లలిత కోకిల
అగరు వత్తులు
వాడండి
ఎల్లప్పుడు వాడుటకు అనువైనవని పేరుగాంచిన
ఎన్.కె.సుబ్బయ్యశెట్టి & సన్సు,
బెంగుళూరు-2.

Regd No M. 1118

సంపుటం 47 సంచిక 194

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

2 GOOD LIFCO BOOKS!

లిటిల్ లిఫ్‌కో డిక్షనరీ (ఇంగ్లీష్-ఇంగ్లీష్-తెలుగు)	లిఫ్‌కో ఆంగ్ల స్వబోధిని (తెలుగులో)
• 628 పేజీలు	• 504 పేజీలు
• వెల రు. 3.50	• వెల రు. 3.00
• పోస్టుద్వారా రు. 4.65	• పోస్టుద్వారా రు. 4.00

LIFCO, Madras-17; Damodaram & Co., Appah Bldgs., Madras-1, Venkatrama & Co, Vijayawada & Branches; and Higginbothams, Rly. Stalls

సోమవారం 17-10-1960 x x x THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షపదవి: ఐక్యసంఘటనపునరాలోచన

నెలాఖరుకు నరోత్తమరెడ్డి వైదొలగకపోతే పళ్లంరాజు పేరుకు ఒప్పుకోబోమని వెల్లడి

ఏకాభిప్రాయానికి రానిచో అధిష్ఠానవర్గం తుదినిర్ణయం చేసే అవకాశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 16: ఐక్యసంఘటన నాయకులు ఢిల్లీ చర్చలలో రాజీగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షపదవికి శ్రీ పళ్ళంరాజు పేరును ఒప్పుకున్నా, అది మనస్ఫూర్తిగా ఒప్పుకున్నట్లుకాదని, వారి ప్రస్తుత ధోరణినిబట్టి స్పష్టమౌతోంది. ముఖ్యమంత్రి సంజీవయ్య, పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి, అధికారపక్షం తరపున శ్రీ పళ్లంరాజును కలుసుకుని అధ్యక్ష పదవి స్వీకరించాలని అభ్యర్థించారు. కాని ఐక్యసంఘటన నాయకులు ఇంతవరకూ ఆయనను కలుసుకోలేదు. కలుసుకునే ఉద్దేశ్యం ఉన్నట్లుకూడా లేదు.

పైగా, నరోత్తమరెడ్డి ఈ నెలాఖరులోగా రాజీనామా ఇచ్చివేయాలి, లేకపోతే పళ్లంరాజు పేరుకు తాము కట్టుబడిఉండమని, అధిష్ఠానవర్గం సూచించే మరో పేరు ఆలోచించవలసి ఉంటుందని, సంఘటన నాయకులు హెచ్చరిస్తున్నారు.

ఈలోగా ఐక్యసంఘటన భవిష్యత్తునుగురించి, అను దిన సమాలోచనలు సాగిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లోని ఉభయవర్గాలు కలసిపోవాలని, సాధ్యమైనంతవరకు శ్రీ పళ్లంరాజును ఏకగ్రీవంగా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నుకోవాలని, ఉభయ వర్గాలవారు ఢిల్లీ చర్చలలో ఒక ఒప్పందానికి వచ్చారు. అయితే ఆ ఒప్పందాన్ని, హృదయాలు కూర్చుచుకుని చేసుకున్నట్లుగాని, ఏమైనాపరే ఇక రాష్ట్ర కాంగ్రెస్‌లో రెండు వర్గాలనేది లేకుండా అందరూ ఒక్క త్రాటిపై నడుద్దామని గాని అనుకున్నట్లు కన్పించడంలేదు. ఢిల్లీ చర్చల అనంతరం జరిగిన సంఘటనలే ఇందుకు తార్కాణం. ఈఒప్పందంతో ఐక్యసంఘటన రద్దయ్‌పోతుందని శ్రీ ధేబర్ ఆశించారు. కాని ఆ నిదర్శనం ఇంతవరకూ ఎక్కడా కన్పించలేదు. పైగా "ఐక్యసంఘటన రద్దుకాగు" అని ఆ సంఘటన నాయకులు ప్రకటించారు.

(3 వ పేజీ చూడుడు)

భాయీసాబ్

"గాంధి భజన కీర్తనలు పాడుతుందేమో వద్దని చెప్పండి! నాలుగు గుక్కలు మంచి పాటలు పాడమనండి; లేకుంటే జనం లేచిపోయే ప్రమాదం వుంది!"

అధ్యక్షపదవిస్వీకారానికి రెండువారాల గడువు

సంజీవరెడ్డికి పళ్లంరాజు అభ్యర్థన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు16: ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుపదవిని స్వీకరించే విషయంలో నిర్ణయానికి వచ్చేందుకు రెండువారాలు వ్యవధి ఇప్పించవలసిందిగా కోరుతూ శ్రీ నరోత్తమరెడ్డిస్థానే ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుపదవికి అభ్యర్థి అనుకుంటున్న అటవీశాఖ మంత్రి శ్రీ పల్లిపూడి పళ్ళంరాజు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డికి వ్రాశారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షపదవికి రాజీనామా ఇవ్వటానికి సంసిద్ధతి వెల్లడించిన శ్రీ నరోత్తమరెడ్డిస్థానే ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ పళ్ళంరాజు ఎన్నికకు అధికారవర్గంతరపున ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ సత్యనారాయణరాజు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నరోత్తమరెడ్డి, ఐక్యసంఘటన పక్షాన ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వి. బి. రాజు అంగీకరించారు.

నిన్న ముఖ్యమంత్రి పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ సత్యనారాయణరాజు శ్రీ పళ్లంరాజును కలుసుకొని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుపదవిని స్వీకరించవలసిందిగా కోరారు. ఐక్యసంఘటన నాయకులు కూడా కలుసుకొని ఇల్లాగే కోరగలరు అనుకున్నారుగాని ఇంతవరకు ఆపని జరుగలేదు.

"ఈ విషయంలో తుది నిర్ణయానికి వచ్చేందుకు రెండువారాలు వ్యవధి ఇప్పించగోరుతూ కాంగ్రెసు అధ్యక్షునికి వ్రాసినట్లు శ్రీ పళ్ళంరాజు ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

ఆరోగ్యం సరిగా లేనందున భారమైనపని స్వీకరించవద్దని డాక్టర్లు సలహా ఇస్తున్నారు. వైద్యశాఖల డైరెక్టరు మేజరు కె. యస్. రావు, ఇతర వైద్యప్రవీణులసలహా కూడా తీసుకొని ఆ తరువాత అధ్యక్షపదవిని స్వీకరించే విషయమై నిర్ణయానికి వస్తాను. నేను కాంగ్రెసు పనికుడను ఏత్యాగానికి వహించమన్నా శిరసా వహించాలి నా జీవితాన్నంతా జాతీయ కాంగ్రెసుకు అంకితం చేసి వున్నాందున నాకు శ్రీమతి ఇందిరాగాంధీకోరికను ఏ త్యాగము చేయటానికి నేను సిద్ధమే." అని శ్రీ పళ్ళంరాజు అన్నారు. అయితే ఆరోగ్యస్థితి మాత్రమే ఆలోచనగా వుందనీ, ఈ సందర్భములో కాంగ్రెసు అధ్యక్షుని నుండి సమాధానము, సలహాలోసము ఎదురు చూస్తున్నామని చెప్పారు.

చివరికి శ్రీ పళ్లంరాజు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షు పదవికి రప్పకుంటేవారి స్థానే ఎన్నిక సంఘం పక్షమునుగా శ్రీ నరోత్తమరెడ్డి ఎన్నిక కావచ్చని ఈ ఎన్నికకు పోటీవుండదని ఇక్కడ అభిజ్ఞ వర్గాలలో ఒకఅభిప్రాయంవ్యాపించింది.

సమితి సమావేశాలకు హాజరయ్యేనుందు భారత ప్రధాని, యుగోస్లావియా అధ్యక్షుడు చాలాసార్లు అంతరంగికంగా సమాలోచనలు జరుపుకున్నారు. నెహ్రూ, టిటో, యుగోస్లావియా ప్రధాన కార్యదర్శి లియొనేట్స్ ఒకానొక సందర్భంలో ముచ్చటిస్తున్న దృశ్యం.

మైసూరు మహారాష్ట్రాల ధోరణి శ్రీశైలం, పోచంపాడులకు దెబ్బ

ఉన్నతాధికార్లచర్చ: తుదిదాకా ప్రతిఘటించాలని నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 18: కృష్ణాగోదావరీజలాల పంపిణీపై 1951 లో కుదుర్చుకున్న ఒప్పందాన్ని పునఃపరిశీలించాలన్న మహారాష్ట్ర, మైసూరుప్రభుత్వాల ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తుదకంటా ప్రతిఘటిస్తుంది.

మంత్రులు, ఉన్నతాధికారులతో ఈ ఉదయం ముఖ్యమంత్రి గదిలో ఏర్పాటు చేయబడిన సమావేశం ఆఖరుకు ఈ నిర్ణయానికి వచ్చింది. ఈ అంశంపై, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు సుదీర్ఘ నివేదికను వినిపించారు.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య, ఇతరమంత్రులు, ప్రధాన కార్యదర్శి శ్రీ యమ్. పి. పాయ్, పబ్లిక్ వర్క్సు శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. ప్రసాద్, ప్రణాళికాశాఖ కార్యదర్శి శ్రీ సి. నరసింహం, ప్రత్యేక ప్రధాన ఇంజనీర్ శ్రీ యల్. వెంకట కృష్ణఅయ్యర్, నీటి వనరుల ప్రధాన ఇంజనీర్ శ్రీ ఏ. ఆర్. వెంకట్రామన్ తదితర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరైనారు.

సమావేశానంతరం అధికార ప్రతినిధి ఒకగుమాస్తా మాట్లాడుతూ ఈ అంశంపై ఇటీవల జరిగిన చర్చలు భగ్నమైన తరువాత ఏర్పడ్డ పరిస్థితి సమీక్షించబడ్డదన్నారు. అంతర్రాష్ట్ర మంత్రుల ఢిల్లీ చర్చలను గురించి పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ సత్యనారాయణరాజు మరొకసారి వినిపించారు. ఏ విధంగా చూసినప్పటికీ 1951 ఒప్పందాన్ని తిరగదోడటానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నటికీ అంగీకరించజాలదని అయన స్పష్టం చేశారు. గోదావరి, కృష్ణ జలాలలో ఆంధ్రప్రదేశ్ వాటాను బాగా తగ్గించటమే వారి కోర్కెలోని అంతర్యంగా కనిపిస్తున్నదన్నారు. "అంటే తెలంగాణా జీవన్మరణసమస్యయిన పోచంపాడు ప్రాజెక్టుకు, కర్నూలుజిల్లాలోని శ్రీశైలం ప్రాజెక్టుకు తిలోదకాలు ఇవ్వటమే అవుతుంది.

కాబట్టి ఏమైనప్పటికీ ఆంధ్రప్రదేశ్ ఇలాంటి దానికి అంగీకరించగు" అని ప్రభుత్వ ప్రతినిధి విశదంచేశారు.

మహారాష్ట్రలోని కొయ్‌నా ప్రాజెక్టుకోసం ఇప్పటికే దాదాపు 36 వందల కోట్ల ఘటపుడడుగుల గోదావరీజలాలను మళ్లించటం జరుగుతున్నది. గోదావరీ జలాలపై ఆంధ్రప్రదేశ్‌కు గల న్యాయమైన హక్కును తృణీకరిస్తూ యీ మొత్తాన్ని ఇబ్బడిచేయాలని ఆరాష్ట్ర ప్రభుత్వం అడుగుతున్నది.

భారత్ కురాకెట్లసవాలు: అమెరికా వైముఖ్యం

ఢిల్లీలో బ్రిటిష్‌కంపెనీ బేరాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 16: భారతదేశం అమెరికా నుండి రాకెట్లు కొనుగోలుచేసే అవకాశాలు కనిపించటం లేదని వాషింగ్టన్ నుండివచ్చిన తాజావార్తలవల్ల తెలుస్తున్నది.

'సైడ్ వైండర్' అనే రాకెట్లను కొనుగోలు చేయాలని భారతప్రభుత్వం అమెరికా ప్రభుత్వంతో కొంతకాలంగా సంప్రతింపులు సాగిస్తున్నది. సైడ్ వైండర్ రాకెట్‌ను ఒక విమానంనుండి మరొక విమానంపైకి ప్రయోగించటానికి ఉపయోగిస్తారు. కొంతకాలం క్రితం చైనా ఫార్మోజా దీవులపై దాడి జరిపిన సందర్భంలో ఈ రాకెట్లు విజయవంతంగా ప్రయోగించబడినాయి.

అయితే ఈ ఆయుధాలు ఇప్పుడు పాతపడి పోయాయి. ఈ ఆయుధం తరువాత దీనికి మించిన అనేక ఆయుధాలు మరింత సాంకేతిక పరిజ్ఞానంతో అమెరికనులు సృష్టించుకున్నారు.

అయితే వాషింగ్టన్ నుండి అందిన సమాచారం ప్రకారం అమెరికా ఈ అస్త్రాలను ఇంకా రహస్య అస్త్రాలుగానే దాచిఉంచలేదట. ఉత్తర అట్లాంటిక్ రక్షణకూటమి రాజ్యాలకు మాత్రమే ఈ ఆయుధాలను సరఫరా చేయవచ్చు.

ఈ ఆయుధాలను భారతదేశానికి విక్రయించటంపై అమెరికా పాలకయంత్రాంగంలోని ఉన్నతాధికారులలో కొంతచర్చ జరిగిందని తెలుస్తున్నది. అమెరికా ఉన్నతాధికారులలో అనుభవజ్ఞులు వేరులు ఈ ఆయుధాలను భారతదేశానికి విక్రయించాలని అభిప్రాయపడ్డారట. భారతదేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రమాదకరమైన పరిహద్దు పరిస్థితుల దృష్ట్యా స్వయంరక్షక శక్తిని పెంపొందించుకోవటానికి సహాయపడాలనీ అందుకుగాను ఈ అస్త్రాలను భారతదేశానికిఇచ్చి తీరాలనీ ఈ అధికారులు అన్నారట. అయితే మిగిలినవారు దీనికి అభ్యంతరం చెప్పారట.

ఈ పరిస్థితులదృష్ట్యా భారతదేశం ఈ ఆయుధాలను వేరొకదేశంలో కొనుగోలు చేయవలసిఉంది.

ఈ విషయం ఇలా ఉండగా అసలు భారతదేశమానిక దళానికి ఈ రాకెట్లు అవుపరమా అనేవిషయంలో తుదినిర్ణయం జరగాల్సి ఉంది. ప్రాక్ పతిచీదేశాలు సాధించిన పురోభివృద్ధి దృష్ట్యా ఈ 'సైడ్ వైండర్' రాకెట్లకు ఏనాడో కాలదోషం పట్టింది. ఆదీకాక ఈ రాకెట్లను కొనుగోలుచేయటానికి ఎంతో విక్షేపకర పరిస్థితి కలదు. అయితే సామగ్రిలో కొంతభాగం భారతదేశంలోనే తయారుచేసుకోవచ్చును. ఇది ఇలా ఉండగా వైమానిక సాధనాలు త్వరితగతిన పాతపడిపోతున్నాయి. కొంతకాలంవేచి ఉంటే శబ్దవేగాతీతమైన విమానాలనుండి వదిలటంద్వారా శత్రువులను అతితేలికగా యట్టి బెబగలిగిన రాకెట్లను కొనుగోలు చేయవచ్చును.

విమానాలనుండి విమానాలపైకి ప్రయోగింపదగిన "ఫస్ట్ రీక్" రాకెట్లను తయారుచేసే ఒకబ్రిటిష్ సంస్థ ఈ సందర్భంగా భారత ప్రభుత్వంతో సంప్రతింపులు జరిపిందని తెలుస్తున్నది.

భారత వైమానిక దళానికి ఈ రాకెట్లను సమకూర్చే విషయంలో ప్రభుత్వ నిర్ణయంపై అంతా ఆధారపడిఉంటుంది. హిందుస్థాన్ ఫైటర్-24 అనే జెట్ విమానాలు అమలులోకి రాగానే ఈ రాకెట్ల విషయం నిర్ణయించాల్సి ఉంటుందని అభిజ్ఞ వర్గాలవారు అనుకొంటున్నారు. హిందుస్థాన్ ఫైటర్--24 జెట్ విమానం వచ్చేసంవత్సరానికి తయారు కాగలదు.

ఈ జెట్ విమానాలపై నుండే ఈ రాకెట్లను తేలికగా ప్రయోగించవచ్చును.

సచివాలయ వ్యవహారాలలో అస్సామీతోపాటు ఆంగ్లం

ప్రభుత్వంబిల్లుకు వ్యతిరేకంగా ప్రదేశ్ కాంగ్రెస్ తీర్మానం

షిల్లాంగ్, అక్టోబర్ 16: అస్సాంరాష్ట్రంలో అస్సామీస్‌ను అన్ని ప్రభుత్వవ్యవహారాలకు లేదా ఏ ప్రభుత్వ వ్యవహారానికైనా వినియోగించవచ్చునని రాష్ట్రకాంగ్రెస్ సంఘం గతరాత్రి 62-13 వోట్లతో తీర్మానించింది.

అస్సామీస్‌లోను, హిందీ అమలులోకి వచ్చేవరకు ఇంగ్లీషులోను సచివాలయ వ్యవహారాలు, వివిధ శాఖల ప్రధాన కార్యాలయాల వ్యవహారాలు సాగించాలని కూడా ఆ తీర్మానం విశదపరచింది.

ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా, ఆర్థిక మంత్రి శ్రీ ఎఫ్. ఏ అహమ్మద్, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సిద్ధి నాథశర్మ పై తీర్మానంపై వోటు చెయ్యకుండా బయటికి వెళ్ళిపోయారు.

ఇక జిల్లా స్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణకు, అస్సాంలోయ ప్రాంతాలలో అయితే అస్సామీస్, కచార్‌లో అయితే బెంగాలీ, పర్వత ప్రాంతాలలో అయితే అక్కడి అభిజ్ఞుల భాషను వినియోగించాలని కూడా రాష్ట్ర కాంగ్రెస్ తీర్మానం స్పష్టపరచింది.

ఇంతకుముందు, అస్సామీస్, బెంగాలీ, హిందీలను అధికార భాషలుగా గుర్తించాలని శ్రీ మహేంద్ర దాస్ ప్రతిపాదించిన తీర్మానం 18-57 వోట్లతో వీగిపోయింది.

అస్సాం అధికార భాషా బిల్లుపై రెండు రోజులపాటు మొత్తం 12 గంటలు చర్చించినమీదట పై వోటింగులు జరిగినవి. అస్సామీస్, ఆంగ్లమూ రాష్ట్రంలో అధికార భాషలు కావడం వలన ఈ బిల్లు రాష్ట్ర శాసనసభలో ఈ వరకే ప్రతిపాదించబడింది.

వోటింగ్ కాగానే రాష్ట్రకాంగ్రెస్ సంఘ సమావేశంలో చాలిహా మాట్లాడుతూ తీర్మానాన్ని ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తుందన్నారేకాని యెట్టి హామీయివ్వలేదు.

నిన్నటి సమావేశంలో ఆమోదించబడిన తీర్మానాన్ని ఏ. ఐ. సి. సి సభ్యులు 25 మంది కలసి ప్రతిపాదించారు.

రాష్ట్ర కాంగ్రెస్ ఆమోదించిన తీర్మానంలో సెక్రటేరియట్ లోను, ప్రధాన కార్యాలయాలలోను అస్సామీస్, ఇంగ్లీషు ఉపయోగించదగునని వుండగా, శాసనసభలో ప్రతిపాదించబడిన బిల్లులో హిందీ అమలులోకి వచ్చేవరకు ఇంగ్లీషు మాత్రమే వినియోగించబడవలెనని వున్నది.

నేత్రదానం స్వీకారానికి బిల్లు

ఆంధ్ర మంత్రివర్గ నిర్ణయం

హైదరాబాద్, అక్టోబరు 15: కనిగుడ్డులో 'నేత్ర చికిత్సకు పనికివచ్చే భాగాన్ని దానముగా స్వీకరించుటకు వీలుగా ప్రభుత్వానికి అధికారం సంక్రమించే శాసన మొక్క దానిని చేయాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గము నిన్న నిశ్చయించారు.

ప్రస్తుతము కనుగ్రుడ్డును దానముగా స్వీకరించే అధికారంగాని, దానము చేసిన గ్రుడ్డును తీయుటకుగాని ప్రభుత్వానికి అధికారంలేదు.

ఈ శాసనములో కనిగ్రుడ్డుభాగాన్ని దానముగా స్వీకరించి వైద్యానికి ఉపయోగించుటకు ఒకసంఘం ఏర్పాటుకు కూడా అవకాశం కల్పించారు.

భారతదేశంలో మోటారుకార్ల విడిభాగాల ఉత్పత్తికి ఫ్యాక్టరీ

రు 1½ కోటి పెట్టుబడితో ఏర్పాటు చేయడానికి బ్రిటిష్ కంపెనీ తోడ్పాటు

న్యూఢిల్లీ, అక్టోబరు 16: మోటారుకార్ల నిర్మాణానికి అవసరమైన వివిధభాగాలను ఉత్పత్తిచేసే ఒక పెద్దఫాక్టరీని మనదేశంలో నెలకొల్పేందుకు దాదాపు ఒక మిలియన్ పౌండ్లు (సుమారు రు 1½ కోటి) పెట్టుబడి పెట్టటానికి బ్రిటన్‌లోని ఒక కంపెనీ సిద్ధంగా వున్నట్లు తెలిసింది.

ఆ కంపెనీ, మనదేశంలోని ఒక కంపెనీ కలిసి ఈ ఫాక్టరీని నెలకొల్పే విషయమై ఇప్పుడు కేంద్రప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగుతున్నాయి.

ఈ ఫాక్టరీ స్థాపన సాధిస్తే, ఆ బ్రిటిష్ కంపెనీ పటిని ఎటా తీసుకుని చేయాలో మన దేశపు కంపెనీకి తెలిపి, మన దేశస్థులకు సాంకేతిక శిక్షణ ఇస్తుంది.

ఈ భాగాలన్నీ ఇక్కడే తయారయితే దిగుమతుల అవసరం లేకుండా పోతుంది: మన విదేశీ ద్రవ్యాన్ని చాలా వరకు మిగుల్చుకోవచ్చు.

బ్రిటిష్ కంపెనీలు ఈ విధంగా మన దేశంలోని కంపెనీలతో కలిసి ఇక్కడి పారిశ్రామిక సంస్థలు నెలకొల్పటం ఈ మధ్య చాలా యెక్కువయింది. అనధికారి అంచనాలనుబట్టి బ్రిటిష్ కంపెనీలు ఈ విధంగా మన దేశంలో పెట్టిన పెట్టుబడులు ఇప్పుడు 820 మిలియన్ పౌండ్లవరకూ వున్నట్లు తెలుస్తోంది. గడచిన మూడేండ్లలో 150 కొత్త కంపెనీలు భారతీయ కంపెనీలతో భాగస్వామ్యం పెట్టుకొనటంవల్ల ఇంత మొత్తం మన దేశానికి పెట్టుబడిగా వచ్చింది. యీ విధంగా మన దేశంలో ఏర్పడిన పారిశ్రామిక సంస్థలు ఇటు నిత్యావాడకం వస్తువుల దగ్గరనుంచి అటు భారీయంత్రాలు, పరికరాలవరకూ ఉత్పత్తి చేస్తున్నాయి.

భారతదేశ ఆర్థిక అభివృద్ధి విషయంలో బ్రిటిష్ వ్యాపారస్థులకు దృఢమైన విశ్వాసం కలదనటానికి దీనిని నిదర్శనంగా ఎంచవచ్చు.

బుచ్చిరెడ్డిపాలెం చోరీలో పోలీస్ కుక్క చాకచక్యం

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

నెల్లూరు, అక్టోబర్ 16: బుచ్చిరెడ్డిపాలెం సమీపంలోఉన్న ఇస్కపాలెం గ్రామంలో దేవళ్ల గోధాకృష్ణ రెడ్డిగారి ఇంట్లో దొంగలుపడి సుమారు రు 12 వేల విలువగలనగలు ఎత్తుకొని పోయారు. నెల్లూరు జిల్లాలో ఇటీవల చాలా దొంగతనాలు హత్యలు జరిగి ఉన్నందువల్ల నేరస్థులను కనిపెట్టటానికి ఒక పోలీస్ కుక్కను పంపవలసినదిగా తుడాస్ ప్రభుత్వాన్ని కోరగా వారు "ఫీఫ్" అనే ఒకపోలీస్ కుక్కను పంపించారు. ఆకుక్కతోపాటు శ్రీయుతులు కె. యమ్. గంగోపాల్, ఆర్. వెల్లయ్యగారులు గూడా వచ్చారు. నెల్లూరు పట్నంలో పదర్లో బాలిక హత్య చేయబడిన సందర్భంలో ఈ పెల

(శేష పేజీ చూడుడు)

నెహ్రూ సాటిలేని మహానాయకుడు

మాక్మిలన్ జోహార్లు

స్కార్‌బర్గ్ (ఇంగ్లండ్), అక్టోబర్ 15: "శ్రీ నెహ్రూ కామన్వెల్త్ ప్రధాను లందరిలోకి అనుభవజ్ఞుడు. ఆయన దేశంలో ఆయన అప్రతిహతుడు. ఆ మాటకొస్తే ఆసియా ఖండంలోనూ, ప్రపంచంలోనూకూడా ఆయన స్థానం విశిష్టమైనది. ఎదురు లేనిది." అని బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ ప్రధాని నెహ్రూను ప్రస్తుతించారు.

వరకట్న సోదరులు తెలుసుకోవాలి

800 సంవత్సరాలలో 20 వేల మంది వర్తకులు చాల శ్రమతో సేర్చుకొన్న, అనేక లాభసంపాదన మార్గాలు, 'అమ్మకపు రహస్యాలు' అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. అందులో లక్షలు విలువచేసే అనేక వ్యాపార సలహాలున్నాయి. మీ అమ్మకదార్లను, మీకు మంచి లాభాలుతెచ్చే గమకర్తలుగా చేసే పద్ధతులూ ఉన్నాయి. ఇతరులు లక్షలకొలదీ ఎలా సంపాదించిందీ, వారధిక లాభాలు, ఎలా తీసిందీ, మొదలయిన వెన్నో అది చదివి తెలుసుకొంటే, అవి మీకూ ఉపయోగిస్తాయి. వ్యాపారంలో బాగా సంపాదించాలంటే యీ స్వల్పానికి లోభించి, అదవంగావచ్చే లాభాలను పోగొట్టుకొనే దానికన్నా, ఆ పుస్తకాన్ని చదివి అనేక కొత్తదార్లు తెలుసుకోవటం మంచిది. రచన: ఎ. యస్ మూర్తి, యం. ఏ. 804 పుటలు. వెల రు. 6. పోస్టు ఖర్చు లుచితం. దేశీయ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకు వ్రాస్తే వి. పి. పోస్టు ద్వారా మీకు పంపబడును.

SWASTIK

మిల్లు వస్త్రాల ముద్రింపు ధరలు

విజయవాడ చిల్లర వర్తక సంఘంవారి అభ్యర్థన

విజయవాడ, అక్టోబరు 15: మిల్లు వస్త్రాలమీద ధరలు ముద్రించడంలో "గోడ కంట్రోల్సు ఆమలు జరిపి నప్పుడు ప్రభుత్వం వర్తకులందరికీ 20% లాభంతో చిల్లరధర నిర్ణయించినందున" ఇప్పుడుకూడా అంతకు తగ్గకుండా వీని ధరలు నిర్ణయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ విజయవాడ వస్త్రాల చిల్లర వ్యాపారులసంఘ కార్యవర్గం తీర్మానించింది. ఇప్పుడు ఎక్స్‌మిల్లుధరలపై 15% సు, అన్నితరగతుల వర్తకులకు లాభం వుండేటట్టుగా చిల్లర ధరలు ముద్రిస్తున్నారని, ఇలా నిర్ణయించిన లాభం ఎక్స్‌యిజు సుంకంమీద లేనందున మొత్తం పెట్టుబడిమీద వచ్చేలాభం తగ్గిపోగలదని, మొత్తంమీద నూటికి 9-10 కు మించి లాభం మిగలదని, దీనిని కనిసం ఇద్దరు టోకు వ్యాపారులు, ఒక చిల్లర వ్యాపారి, ఉత్పత్తి స్థానం నుంచి వినియోగస్థానం వరకు అయ్యే ఖర్చులు పోను సంచుకోవలసి వుంటుందని వివరించారు. ఇప్పటి స్థితినిబట్టి చిల్లర వ్యాపారులకు వ్యాపార మొత్తంమీద 10% కు తక్కువ లాభం ఎంతకూత్రం గిట్టదని, అలా కొనప్పుడు ఈ ధరలు ముద్రించే మూల నూలు రేటులకు భంగం కలగవచ్చునే అభిప్రాయం వీరు ప్రకటించారు.

న్యూఢిల్లీ, అక్టోబరు 11: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి శ్రీమతి యశోదరమ్మ, శ్రీ వెన్నెగ రామయ్యా, శ్రీ యస్. యన్. నగనూర్ (మైసూరు) శ్రీ అహమ్మద్ బక్షీ సిందీ, శ్రీమతి ఉమా మధుర్, శ్రీ జగన్నాథ్ పాధ్యా (రాజస్థాన్)లను అఖిలభారత కాంగ్రెసు సంఘసభ్యులుగా నియమించారు.

బహుమతి రు. 10

అయ్యా,

నా కోమారుడు ఆరు సంవత్సరముల వయస్సు. చామనచాయ సోగముఖము. మురళి అను పేరుగల పిల్లవాడు 4 రోజులనుండి కనుపడుటలేదు. దయవుంచి వానిని పట్టిపెట్టి నాకు తెలిపిన వారి ఖర్చులుసహా యిస్తాను.

కామిశెట్టి వెంకటసుబ్బరాయులు,
కోడూరు (R. S.) కడపజిల్లా.

కావలెను

(1) హైయ్యర్ టి. టి. సి. డ్రాయింగు టీచర్. సీనియర్ టేకిక్ టైయిన్‌డ్ టీచరుకు ప్రత్యేకత. (2) వోకల్ టి. టి. సి. హైయ్యర్ మ్యూజిక్ టీచరు-పార్టుటైమ్. మిషన్ ప్రెయినింగుస్థాలు పేస్తవారపుపేట, కర్నూలుజిల్లా.

అగ్రికల్చరల్ కాలేజి, బాపట్ల.

బాపట్ల, అగ్రికల్చరల్ కాలేజిలో లైబ్రేరియన్ ఉద్యోగమునకుదరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము స్కేలు రు. 90-4-110-5-150-7½-180. కరువు బత్తెము ప్రస్తుతము ఆంధ్రప్రభుత్వమిచ్చే స్కేలులో యివ్వబడును. ఈ క్రింది అర్హతలు గల అభ్యర్థులుమాత్రమే ప్రిన్సిపాల్, అగ్రికల్చరల్ కాలేజి, బాపట్లవారికి 5-11-60 తేదినగాని అంతకు ముందుగాగాని చేరేట్లు దరఖాస్తులు పంపవలెను.

అర్హతలు: ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా, లేక మద్రాసు యూనివర్శిటీలో పొందిన ఆర్ట్సు లేక సైన్సు, డిగ్రీ, మరియు లైబ్రేరియన్‌షిప్ డిప్లొమా కోర్సునందు ఉత్తీర్ణత.

వయస్సు: 25 యేండ్లకులోపు.

ప్రిన్సిపాల్.

మిలిటరీ ఇంజనీరు సర్వీసులు

గారిజన్ ఇంజనీరు, ఫోర్టు సెంటు జార్జి, మద్రాసు-9 వారు, యీ క్రింద తెలిపిన పోస్టులను 27-10-60 తేదీ ఉ॥ 10x0॥కు ఫోర్టుసెంటుజార్జి మద్రాసు-9 యందు బహిరంగ వేలము వేయుదురు.

ఉపయోగములేని చిన్న పనిముట్లు, సీటిదర్శకా పైపులు & ఫిట్టింగులు, కిటికీలు, తలుపుల పాత చట్టర్లు, వెంటిలేటర్ కుకింగు రేంజస్, అంగిల్సు, మురికిగ, పాగిపోయిన పాత లోహములు, కారు గేటెడ్ & పాదాషీట్లు, ఇనుపతుక్కు వగైరాలు. కాళీ సిమెంటు సంచులు, ఖాళీ డ్రమ్ములు, ప్యాకింగు కేసులు వగైరా. DA 252(8)60

తెనాలి మునిసిపాలిటీ

టెండరు నోటీసు

27-10-60 తేది గురువారము సా॥ 3 30 గంటలవరకు తెనాలి మునిసిపల్ ఆఫీసులో సీలువేసిన టెండర్లు యీ దిగువ నమోదుచేయబడిన చీరెలు మునిసిపల్ సిబ్బందికి 1960-61 సం॥రకు సప్లయికు గాను తెనాలి మునిసిపల్ కమిషనరుగారిచే స్వీకరించబడును.

వివరములు

పట్టుబడిచీరెలు-2 వరకం-7x. x 45" 40 కెం. వివిధరంగుల్లోకలరుగ్యారంటీతో

టెండరుతోపాటు శాంపిల్సు ఇవ్వవలెను. టెండరు డిపాజిట్టు రు. 200/- వరుగా వెళ్లింపవలయును. పై టెండరుకు సంబంధించిన కండిషన్సు, డిక్లరేషన్ ఫారాలు మునిసిపల్ ఆఫీసులో పొందగలరు. వివరములకు టెండర్లు పాటించునప్పుడు సం॥ టి. సి. మలవిష్ణు, కమిషనరు.

క్యూబాలోని అమెరికా ఆస్తులు

జాతీయీకరణం పూర్తి

హవానా, అక్టోబరు 14. క్యూబాలో జాతీయకరణం చేయగా మిగిలిన అన్ని ఆర్థికవ్యవస్థలను పూర్తిగా జాతీయం చేస్తున్నట్లుగా క్యూబాప్రభుత్వం నేడు ప్రకటించింది. దీనిలో క్యూబాలో మిగిలిన అన్ని అమెరికా వ్యాపారసంబంధ వ్యవస్థలను పెల్లగించి వేశారు.

దేశంలోని బ్యాంకులను, అతిముఖ్యమైన వ్యాపారవాణిజ్య సంస్థలను, కీలక పరిశ్రమలను జాతీయం చేయవలసిందిగా ప్రధాని ఫిడెల్ కాస్ట్రో అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం నిర్ణయించింది.

క్యూబాలోని ఆర్థిక వ్యవహారాలపై ప్రభుత్వఅజమాయిషీనివిధించేటట్టు చేసింది.

డా॥ కాస్ట్రో అధికారంలోకి వచ్చినప్పటినుండి చేసిన జాతీయకరణలన్నీ సహా ప్రస్తుతంచేసిన కొత్తచట్టంవల్ల ప్రయివేటురంగం పూర్తిగా వైదొలగినట్టే. నిన్న సమావేశమైన మంత్రివర్గం నేడుకూడా సమావేశాన్ని కొనసాగించింది.

ఈ సమావేశంవల్ల ఇంకా కొన్ని జాతీయకరణచట్టాలు వెలువడవచ్చునని భావిస్తున్నారు.

జాతీయకరణ చటాలను ఎంగుకు చేయాల్సివచ్చింది వివరిస్తూ డా॥ కాస్ట్రో రేపు ప్రజలకు తెలియజేస్తుగలరని ఇక్కడ ప్రకటించారు.

జాతీయం చేయబడిన కంపెనీలలో 47 వాణిజ్య గిడ్డంగులు, 11 కాఫీ కంపెనీలు, 11 సినీమా సర్క్యూటులు ఉన్నాయి.

'వాస్మోల్'

తలవెంట్రుకలను నల్లగా చేయడంలో వాస్ మోల్ ప్రసిద్ధిచెందినది. దీనిని హేర్ ఆయిల్ గా కూడా వాడవచ్చు. వాడనకు, వాణ్యతకు సార్వజనాంగీకారం పొందినది. చాలా విదేశాలలో దీనికి గిరాకీ వున్నది.

అక్టోబరు, నవంబర్ మాసాల్లో వాస్ మోల్లో కొళవాళ్ళకు డీలర్స్ గుర్తువెనలు బహూకరించబడుతవని వాస్ మోల్ తయారుచేసే (బొంబాయి) సంస్థ ప్రకటించింది.

ప్రజలుదళరా - దీపావళి పండుగలు జరుపుతున్నారు. పై సంస్థవారు ప్రకటించిన బహుమతిపద్ధతి వాస్ మోల్ కోరేవారికి సంతోషముకల్గిస్తుంది.

ఆయుర్వేద ఔషధాలు

ప్రమాణ రక్షణకు కృషి

న్యూఢిల్లీ అక్టోబరు 15: ఆయుర్వేదం, యూనాని ఔషధాలు ప్రామాణికమైనవి మాత్రమే ప్రజలకు సప్లయి అయ్యేందుకు తీసుకోదగు చర్యలు గురించి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆలోచిస్తూవున్నవి.

భారతీయులలో అత్యధికులు ఈ ఔషధాలపైనే ఆధారపడుతూవున్నందువల్ల గట్టి జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాల సంకల్పం.

ఆయుర్వేద ఔషధ పరిశ్రమ విశేషంగా వృద్ధిచెందుతున్నది. పాలుకు ఆరు కోట్ల రూపాయల విలువనేసే మందులు అమ్ముడవుతున్నవట. కొన్ని ఔషధాలలో కల్తీ జరుగుతున్నట్లు ఫిర్యాదులు రాగా ప్రభుత్వం అప్రమత్తత వహిస్తున్నది. 28వ కేంద్ర, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రులు జయపూర్‌లో ఈ సమస్యపై చర్చిస్తారు.

గ్రామవైద్య పరీక్షలు

హైదరాబాద్, అక్టోబరు 12:— 'గ్రామవైద్య' పరీక్షలు ఈసారి ఏలూరులో 1960 డిసెంబరు మూడవ వారంలో జరుగుతాయని ప్రకటించారు.

ఒకసారి పరీక్షకు కూర్చొని తప్పిన మరల ప్రవేశంగా హాజరుకావలసిన వారు ఏలూరులోని జిల్లా వైద్యాధికారి ద్వారా దరఖాస్తులను నవంబరు 15వ తేదీలో ప్రభుత్వ పరీక్షల కమిషనరు కార్యదర్శి చేరేటట్లు పంపవలసివుంది. రూపాయి అపరాధ రుసుముతో నవంబరు 22 వరకు పంపవచ్చును.

విజయవాడలో గీతా జ్ఞానయజ్ఞం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 14: ఈనెల 16వ తేదీనుండి వచ్చే నెల 6వ తరకు 21 రోజులపాటు శ్రీమచ్చిన్మయానంద (ఉత్తరకాశి) ఆధ్వర్యంలో "భగవద్గీత", శంకరభగవత్పాదుల "ఆత్మబోధ"లనుగురించి ఉపన్యాసాల నిస్తారు. ఈ గీతాజ్ఞాన యజ్ఞానికి 16వ ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ఆచార్యులు డాక్టర్ స్వామి జ్ఞానానంద ప్రారంభోత్సవం జరుపుతారు.

ఈ యిజ్ఞం విజయవాడలో శ్రీ చిన్మయానంద జరపడం యిదే ప్రథమం. ఇందుకుతగిన ఏర్పాట్లన్నీ గవర్నరుపేటలోని చల్లపల్లి భవనప్రాంగణంలో చేశారు. ఇక్కడ ప్రతిరోజూ సాయంకాలం 6-30 నుండి రెండుగంటలపాటు ఉపన్యాసం ఇస్తారు. ఈ అవకాశాన్ని వినియోగించుకో వలసినదిగా పురప్రజలకు గీతాజ్ఞానయజ్ఞ సంఘం అభ్యర్థిస్తున్నది.

క్రీడారంగం

టెన్నిస్ ఆటగాళ్ళకు రాంకుల నిర్ణయం

ఫ్రేజర్‌కు మొదటి, కృష్ణన్‌కు 8వ స్థానం ప్రత్యేకింపు

లండన్, అక్టోబర్ 15: ప్రపంచం టెన్నిస్ ఆటగాళ్లలో ప్రావీణ్యంబట్టి శ్రీ నీల్ ఫ్రేజర్ (ఆస్ట్రేలియా) తిరిగి ప్రథమస్థానం మివ్వబడింది. నిరుడు తొమ్మిదవ రాంకు యివ్వబడిన శ్రీ రామనాథన్ కృష్ణన్‌కు ఈసారి ఎనిమిదవ స్థానం నిర్ణయమైనది.

1960 టెన్నిస్ రాంకుల వివరమిది. బ్రాకెట్‌లో నిరుటి గణ్యస్థానం తెల్పబడింది.

పురుషులు:

1. నీల్ ఫ్రేజర్ - ఆస్ట్రేలియా (1)
2. ఆర్. లేవర్ - ఆస్ట్రేలియా (5)
3. ఎన్. పట్టాంజిలి - ఇటలీ (3)
4. బాబ్ మూకే - అమెరికా (4)
5. ఐ. బుచోల్జ్ - అమెరికా
6. ఆర్. ఎమర్సన్ - ఆస్ట్రేలియా (7)
7. ఎల్. అయాలా - చిలీ (6)
8. ఆర్. కృష్ణన్-భారత (9)
9. జె. ఐ. యండ్ క్విస్ట్- స్వీడెన్.
10. ఆర్. జి. లాల్టన్ - అమెరికా.

స్త్రీలు:

1. కుమారి ఎమ్. 3. బ్యూనో- బ్రాజిల్ (1)
2. కుమారి డి. ఆర్. హార్డ్ - అమెరికా (3)
3. కుమారి ఎస్. రిజాల్డ్స్ దక్షిణాఫ్రికా (5)
4. కుమారి సి. సి. ట్రూమన్ - బ్రిటన్ (2)
5. శ్రీమతి ఎస్. కార్ల్టన్ హంగరీ (8).

65కు హైదరాబాద్ ఆల్ ఔట్

బెంగుళూరులో జూనియర్‌ల పోటీ

బెంగుళూరు, అక్టోబర్ 15: రావు చంద్రరావు స్టేడియంలో ఆదివారం ప్రారంభమైన హైదరాబాద్ - మైసూర్ జూనియర్‌ల క్రికెట్ పోటీలో మొదటి ఇన్నింగ్స్‌లో హైదరాబాద్ 'లంచ్'కు ఐదు నిమిషాలముందే 65పరుగులకే ఆల్ ఔట్ అయినది. మైసూర్ బౌలర్ నజ్మల్ హుస్సేన్ ఎనిమిది పరుగులకు నాలుగు వికెట్లు నష్టపరిచారు. మొదటిరోజు ఆట ఆపుచేసే సరికి మైసూర్ మొదటి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లకు 187 పరుగులు గావించింది.

స్కోరు సంగ్రహ స్వరూప మిది:

హైదరాబాద్: మొదటి ఇన్నింగ్స్- 65.

(చూపణ్‌కుమార్ - 4, ప్రేమకుమార్ - 5, వహీద్ యార్ ఖాన్ - 17, మహీంద్రకుమార్ - 0, ముజవార్ అలీ బేగ్ -15, రాధాకృష్ణ-8, ఇక్బాల్‌దీన్-10, గోవర్ధన్-2, ఖాదర్ హుస్సేన్-1, కలీముల్లా హాక్ (ఔట్ కాలేదు)-8, పహజ్ -2, ఎక్స్‌ట్రాలు 8.)

మైసూర్: మొదటి ఇన్నింగ్స్ - 7 వికెట్లకు 187.

(రాజగోపాల్ 28, జగన్నాథ్ (ఔట్ కాలేదు) 61 వై. వి. పటేల్ (ఔట్ కాలేదు) 56, పహజ్ 26 పరుగులకు ఒక వికెట్, హాక్ 83 పరుగులకు నాలుగు వికెట్లు, ఇక్బాల్‌దీన్ 30 పరుగులకు రెండు వికెట్లు పడ్డవి వారు).

పోటీ మూడురోజులు జరుగుతుంది.

10 వేల మీటర్ల పరుగలో కొత్త ప్రయాణం

రష్యన్ ప్రతిభ

కీవ్, అక్టోబర్ 15: నేడిక్కడ జరిగిన ఎత్లెటిక్ పోటీలలో 10 వేలమీటర్ల దూరాన్ని ఒలింపిక్ ఛాంపియన్ శ్రీ వి. కొలాట్నికోవ్ 28 నిమిషాల 18.8 సెకండులలో పరుగిడి కొత్త ప్రపంచానికి కొత్త ప్రమాణం సాధించారు.

ఇంతవరకు రికార్డు 1956 లో వాల్టి మిర్‌ముట్స్ అనే మరొక రష్యన్ సెల్కొల్పినది 28 నిమిషాల 30.4 సెకండులు.

జాతీయ ఈత పోటీలు

రెండు కొత్త ప్రమాణాలు సాధన

కలకత్తా, అక్టోబర్ 15: జాతీయ ఈత పోటీలలో నేడు 6 ఫైనల్సు జరుగగా ఐదింటిని సర్వీసెస్ గెలుచుకొన్నది. రెండు జాతీయ ప్రమాణాలు అధిగమించబడినవి.

కొత్త ఈతప్రమాణాల వివరమిది:

స్త్రీలకు జరిగినది: 200 మీటర్ల ఫ్రీస్టైల్ - (1) కార్బాలోకా — 2 నిమిషాల 0.5 సెకండులు. (పూర్వపు ప్రమాణం 8 నిమిషాల 01.9 సెకండులు)

పురుషులకు జరిగినది: 100 మీటర్ల ఛాతీతి-(1) రామదేవ్ సింగ్-ఒక నిమిషం 17 సెకండులు. (పూర్వపు రికార్డు సెంతకంటె 0.8 సెకండులు ఎక్కువ).

బొంబాయి - మహారాష్ట్ర రంజీట్రోఫీ పోటీ

అధికారి ప్రజ్ఞ

పూనా, అక్టోబరు 15. బొంబాయి-మహారాష్ట్రల మధ్య జరిగే రంజీట్రోఫీ పశ్చిమ మండల క్రికెట్ పోటీప్రారంభం కాగా బొంబాయి ఒక వికెట్ నష్టానికి 319 పరుగులు గా బించింది. శ్రీ ఎస్. జి. అధికారి 170 పరుగులు చేసి ఔట్ కాలేదు. రెండవ వికెట్ జంటగా ఆయనా అమ్రోలివాలా కలసి 228 పరుగులు చేశారు.

పోటీ ప్రారంభంలో బొమ్మ-బొరుసువేయగా-నాణెం, మహారాష్ట్ర కెప్టెన్ జోషీ అడగిన వైపు పడింది. ఆయన బొంబాయిని బ్యాటింగ్‌కు పంపారు.

స్కోరు సంగ్రహ స్వరూపమిది:

బొంబాయి: మొదటి ఇన్నింగ్స్- ఒక వికెట్‌కు 319. యమ్. ఎల్. ఆప్టే 53; యస్. జి. అధికారి (ఔట్ కాలేదు) 170, అమ్రోలివాలా (ఔట్ కాలేదు) 80. ఎక్స్‌ట్రాలు 16.

ఆంధ్ర కుస్తీ పోటీలు

గుంటూరులో డిసెంబర్‌లో నిర్వహణ

ఆంధ్రరాష్ట్ర అమెచ్యూరు కుస్తీ పోటీలు 1960 డిసెంబరు 3వ వారంలో జరుపబడును. అందు విజయము పొందిన వస్తాదులకు 2 వారములు కోచింగు యిచ్చి వారినుంచి గుంటూరులో 1961 జనవరి 2వ వారంలో జరుగనున్న అఖిలభారత అమెచ్యూరు కుస్తీ పోటీలకు వస్తాదులను ఎన్నుకొనెదరు. ఇందు అమెచ్యూర్సు మాత్రమే పాల్గొన అర్హులు. వివరములకు శ్రీ యం. శ్రీహరిరావు అధ్యక్షులు, ఆంధ్రా స్టేటు అమెచ్యూరు కుస్తీ అసోసియేషను, గుంటూరు 2 అన్న చిరునామాకు వ్రాయవచ్చు.

(సు. వి)

ఏలూరులో పోలీసు ఆటల పోటీలు

నరసాపురం డివిజన్ విజయం

ఏలూరు, అక్టోబరు 12: గత ఆదివారం పోలీసు మైదానంలో జరిగిన జిల్లాపోలీసు ఆటల పోటీలలో, రిజర్వు పోలీసు 2వ ప్లాటూన్‌వారు రిజర్వు ఛాంపియన్ షిప్పు కీల్సును పొందారు.

ఆ సందర్భంలో జరిగిన సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీ వై. ఎం. పర్దార్ ఖాన్ అధ్యక్షత వహించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంటు శ్రీ సి. జి. సల్లనా ఆతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీమతి సల్లనా గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టారు.

తాలూకా పోలీసు కప్పును నరసాపురం డివిజను పోలీసువారు గెలిచారు.

(స్వ. వి)

తిరుపతి స్టేడియం

తిరుపతి, అక్టోబర్ 15: తిరుపతి పురపాలక సంఘం ఈనెల 12 తేదీన శ్రీ పి. మునిరెడ్డి అధ్యక్షతన సమావేశమై రామచంద్రపురంటలో స్టేడియమ్ నిర్మాణానికి కాన్సిలర్ శ్రీ వెంకట్రామయ్య అందజేసిన నివేదికను ఆమోదించడానికి తీర్మానించింది.

(స్వ. వి.)

అనంతపురం పోలీసు ఆటల పోటీలు

వెంకటరమణప్ప ప్రజ్ఞ

అనంతపురం, అక్టోబర్ 14: గత శనివారమునలో జరిగిన ఆటల పోటీలలో శ్రీ వెంకటరమణప్ప అనంతరము ఎక్కువ ప్రతిభ చూపినందుకు ఛాంపియన్ పతకము పొందాడు.

పోలీసులలో గుంతకల్లు టీము వారు ప్రథమ స్థానమును, ఆర్మ్డు రిజర్వులో [illegible] ప్రథమ స్థానం పొందారు.

పోలీసు శాఖామంత్రి శ్రీ యం. నరసింగరావుగారు ఆదివారం సభకు అధ్యక్షత వహించి ఆంధ్రరాష్ట్రములో పోలీసుశాఖ పాలన ఉత్కృష్టముగా నున్నదనియు, అందువలన రాష్ట్రములో నేరములు తక్కువై కాల్పులు మొదలగు సంఘటనల కవకాశము లేకున్నదనియు ప్రజలుకూడ పోలీసులతో సహకరించవలెనని కోరారు. జిల్లా సూపరింటెండెంటు శ్రీ సల్లనా బహుమతులు పంచిపెట్టారు. (స్వ. వి.)

బాలుని తన్నుక పోవాలని గ్రద్ద ప్రయత్నం

స్టాక్‌హోమ్, అక్టోబర్ 13: తమ్ముణ్ణి తన్నుకపోను మూడు మార్లు ప్రయత్నించిన పెద్ద గ్రద్దతో 15 ఏండ్ల బాలుడు పోరాడాడు.

గున్నార్ నిల్సన్ (15) బోర్జె (11) అనే అన్నదమ్ములు దెల్కార్లియా (స్వీడన్) అడవిలో పోతూ ఉండగా బంగారురువ్వెగల పెద్దగ్రద్ద బోర్జె దుస్తులను కాళ్ళతోపట్టుకొని ఎత్తుకపోను ప్రయత్నించింది. గున్నార్ గ్రద్ద ఱెక్కలపై కొట్టేసరికి తమ్ముణ్ణి వదలిపోయింది. వాళ్ళు దాక్కునేలోపల గ్రద్ద రెండుమార్లు తన్నుకపోను ప్రయత్నించింది. స్వీడెన్‌లో యిలాంటివి సుమారు 70 గ్రద్దలున్నట్లు తెలుస్తున్నది.

గుంటూరులో

గుంటూరు, అక్టోబరు 12: గుంటూరు జిల్లా పోలీసు ఆటల పోటీలు యిచ్చట అత్యంత జయప్రదంగా జరిగినవి. జిల్లా కలెక్టరు శ్రీ జి. వి. ఎస్. మణి అధ్యక్షత వహించి ఆటల పోటీల ప్రాముఖ్యమును ముఖ్యముగా వివిధ వృత్తులలో నుండువారికి వారి శారీరక మానసిక ఆరోగ్యమునకు ఆట లెట్లు ఉపయోగపడునో వివరిస్తూ ప్రసంగించారు.

శ్రీమతి సెల్వరాణి పాన్నయ్య బహుమతుల పంచిపెట్టారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ టి. పాన్నయ్య అతిథులకు స్వాగత వచనములు పలికారు. జిల్లా పోలీసు సూపరింటెండెంటు పి. ఎ. శ్రీ కాశీమ్ హుస్సేన్ వందనములు సమర్పించారు. ఈ పోటీలను తిలకించుటకు అధికార అనధికార ప్రముఖులు చాలమంది వచ్చారు.

నరసరావుపేట సబ్-డివిజన్ తాలూకా ఛాంపియన్ షీల్డును, గుంటూరు మూడవ ప్లాటూను ఆర్మ్డ్ రిజర్వు సాయుధ రిజర్వు ఛాంపియన్ షీల్డును సాధించగా షూటింగ్‌లో ఛాంపియన్ షీల్డును గుంటూరు ఆర్మ్డ్ రిజర్వు పదవ ప్లాటూను గెలుచుకొన్నది.

నేర పరిశోధనలో నరసరావుపేట సబ్ డివిజన్, ప్రథమ చికిత్సలో గుంటూరు ఆర్మ్డ్ రిజర్వు ప్రథమ స్థానం పొందినవి. (స్వ. వి.)

భారతదేశంపై దక్షిణ ఆఫ్రికా దురాగ్రహం

సమితిలో జాతివివక్షణ విమర్శించినందుకు ఆక్రోశం

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 14. తన దేశంలోని జాతివివక్షణ విధానాన్ని నిరసించే భారతదేశాన్ని దక్షిణాఫ్రికా విదేశాంగమంత్రి శ్రీ ఎరిక్‌లో తీవ్రంగా విమర్శించారు. భారత పోలీసులు తిరుగుబాట్లను, అల్లర్లను అతినిర్దాక్షిణ్యంగా, దయారహితంగా అణచివేస్తాయని ఆయన ఆరోపించారు.

దక్షిణాఫ్రికా విధానాన్ని విమర్శించే దేశాలు తమ చేతులకు అంటుకున్న బూజును తొలగించుకొని రావలేదని ఆయన అన్నారు.

శ్రీ ఎరిక్‌లో నేడు భారత్, నార్వే, స్వీడెన్ దేశాలను తీవ్రంగా విమర్శించారు.

ఆయన ఇలా ప్రశ్నించారు: భారత దేశంలోని వివక్షణా విధానం సంగతి ఏమిటి? అంతర్జాతీయ కార్మికసంఘ నిదికవల్ల అక్కడవున్న క్రూరాతిక్రూరమైన కుల వ్యవస్థమీద ఎన్ని నిషేధాలు పెట్టినా ఇంకా అది ఎక్కువగా వుంటూనే వుంది.

"భారతదేశంలోని కళాశాలల్లో విశ్వవిద్యాలయాలలో చదువుకునే దక్షిణాఫ్రికా విద్యార్థులు శ్వేతజాతి నల్లరంగు మనుష్యులని, వాళ్లతో సంచరించక, వాళ్లని భారతీయ విద్యార్థులు చిన్నచూపు చూసారని రెండు సంవత్సరాల క్రితం వచ్చిన నివేదిక తెలియజేస్తోంది.

"రాజకీయ నేరస్థులనే పాకుతో విచారణ లేకుండా, ఎంతో కాలంవ్యక్తులను నిర్బంధించి ఉంచవచ్చునని భారత చట్టంవల్ల తెలుస్తుంది.

"దక్షిణ భారతదేశంలో అవసరానికి అప్పులు అడిగే బీదప్రజలు పిల్లలతో సహా తమకు బానిసత్వం నెరపాలని అక్కడి భూస్వాములు, యజమానులు మరతులు పెడుతూ ఉంటారు.

"నాదగ్గిర ఇంకా ఎన్నో ఆధారాలు సాక్ష్యాలు ఉన్నాయి. వాటిలో కొన్నిటినిమాత్రమే మీకు తెలియజేస్తున్నాను. దక్షిణాఫ్రికాపై నిందారోపణలు చేసే భారతీయ ప్రతినిధివర్గం "పరిశుభ్రమైన చేతులలో" (నిష్పక్షికంగా) లేదని చెప్పటానికి నాకు వాక్కువుంది."

నాగా ప్రాంతంలోను, కాశ్మీరులోను 1955 లో భారత పోలీసులు నిర్దాక్షిణ్యంగా అణచివేసారని నిక్కు అల్ప సంఖ్యాకవర్గాన్ని భారత ప్రభుత్వం అణగద్రొక్కిందని శ్రీ ఎరిక్‌లో అన్నారు.

దక్షిణాఫ్రికాలోని బంటూ అల్లర్లపై పోలీసులు తీసుకున్న చర్యలను ఖండించిన దేశాల్లో భారతదేశం కూడా ఉన్నదని, అయితే భారతదేశంలో అలజడులు అల్లర్లు సర్వసాధారణమేనని, వీటిని పోలీసులు దయారహితంగా అణచివేస్తూ ఉంటారని ఆయన అన్నారు.

తెనాలి పురపాలకసంఘం

ఉపాధ్యాయులతగ్గించినందుకు విద్యాధికారిపై తీర్మానం

తెనాలి, అక్టోబరు 14: స్థానిక పురపాలక సంఘం ఉన్నత పాఠశాలలో పై తరగతులలో రెండు సెక్షనులు తగ్గినందున ఇద్దరు బి. ఇ. డి. అసిస్టెంట్లను తగ్గించాలనే ప్రతిపాదనపై జిల్లా విద్యాశాఖాధికారికి తెనాలి పురపాలక సంఘానికి మధ్య వచ్చిన అభిప్రాయభేదంలో "ప్రజాస్వామిక నిర్ణయాలను, అభిప్రాయాలను మన్నిస్తూ వుండవలసిందిగా పునరుద్ఘాటిస్తూ, ఈ విషయంలో నిష్పాక్షికంగా ఆలోచించి వాస్తవానికి అనుగుణంగా క్రమబద్ధమైన ఉత్తరువులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ" పురపాలక సంఘం వారు తీర్మానించారు.

11వ తేదీ సాయంకాలం శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షతను జరిగిన సమావేశంలో శ్రీ సూర్యదేవర లక్ష్మీనారాయణ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించగా డాక్టర్ చంద్రమౌళి సూర్యనారాయణ బలపరచారు. అనుకూలంగా 17 మంది, వ్యతిరేకంగా 7 గురు వోటు చేశారు.

ఈ వ్యవహారానికి సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలన్నింటిని చర్చించిన పిమ్మట పురపాలక సంఘం చేసిన ఈ తీర్మానంలో కింది అంశాలు కూడా వున్నాయి: అర్హతగల విద్యార్థులను పాఠశాలలో చేర్చుకున్న పిమ్మట హెడ్ మాస్టరు తరగతులు ఏర్పరచిన పిమ్మట ఒక లెక్కల టీచరు, ఒక సాంఘిక విజ్ఞాన టీచరు అదనంగా వున్నారని, వారిని తగ్గించాలని హెడ్ మాస్టరు రిపోర్టుమీద కమీషను అభిప్రాయపడి, నిబంధనల ప్రకారం గుంటూరు విద్యాశాఖాధికారి అభిప్రాయం, అనుమతి పొందారు. కాని ఆ తరువాత, విద్యార్థులను చేర్చుకొనకుండా సెక్షనులు తగ్గించడానికి ప్రయత్నించారని విద్యాశాఖాధికారి రిమార్కు చేశారు.- "ఇది దురదృష్టం. వాస్తవానికి విరుద్ధం." కొన్ని సెక్షనులలో అదనంగా విద్యార్థులను చేర్చుకొనడానికి విద్యాశాఖాధికారి అనుమతిని కూడా హెడ్మాస్టరు పొందారు. కనక దీనిని తిరగదోడే విషయం రాకూడదు. సిబ్బందికి అదనపు పని కల్పించినందున ఈ ఇద్దరు బి. ఇ. డీలను వుంచవచ్చునని విద్యాశాఖాధికారి అభిప్రాయం. కాని సెక్షనులలోని పిల్లలను గురించి యథార్థం పరిశీలించడంకు పురపాలక సంఘం విచారిస్తున్నది. అదనంగా వున్న పోస్టులను తీసివేయడానికి వీలున్నప్పుడు, ప్రభుత్వం ఉత్తరువును తృణీకరించి, పునర్విచారణకు విద్యాశాఖాధికారి వ్రాయడం అసంబద్ధం: ఇందులో పాక్షికం వుందని పురపాలక సంఘం అభిప్రాయపడుతున్నది. స్వ. వి.

చిత్తూరు పురపాలక సంఘం

కొంతకాలం రద్దుకావాలని పౌరసభలో తీర్మానం

చిత్తూరు, అక్టోబర్ 14: చిత్తూరు పురపాలక సంఘాన్ని ఇప్పటిపరిస్థితులలో కొంతకాలం రద్దుచేయడం శ్రేయస్కరమని మొన్న సాయంకాలం మండీ బజారులో జరిగిన పౌరసభలో తీర్మానం జరిగింది.

ఈసభకు మాజీకౌన్సిలర్ శ్రీ జి. కె. స్వామి అధ్యక్షత వహించారు. పురపాలక సంఘంలోని అత్యధిక సంఖ్యాకులైన కౌన్సిలర్ల పక్షపాతాన్ని, అక్రమ ప్రవర్తనను నిశితంగా విమర్శించారు. కౌన్సిలర్ శ్రీ సైదాసాహెబ్ ప్రసంగిస్తూ, అధికసంఖ్యాకులు వక్రభోధనలో వ్యవహరించినప్పుడు పనులు సక్రమంగా జరగవు కనక దానిని రద్దుచేయడం సమంజసమన్నారు.

మాజీ-కౌన్సిలర్ శ్రీ బాలసుబ్రహ్మణ్యం, శ్రీ ఎస్. విశ్వనాథం కూడా పురపాలక సంఘాన్ని ఎందువల్ల రద్దు చేయరాదో సంజాయిషీ చెప్పమని ప్రభుత్వం పంపిన తాఖీదును సమర్థిస్తూ మాట్లాడారు. చివరకు పురపాలక సంఘం కొంతకాలం రద్దుకావడం మంచిదనే తీర్మానం ఏకగ్రీవంగా చేశారు. స్వ. వి.

కాళహస్తి పురపాలక సంఘం

అధ్యక్షుడుగా శ్రీ జయరామరావు పవర్ ఎన్నిక

కాళహస్తి, అక్టోబరు 13: కొత్తగా ఏర్పడిన కాళహస్తి పురపాలక సంఘానికి అధ్యక్షులుగా శ్రీ జయరామారావు పవర్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కమీషనర్ శ్రీ వై. వి. రమణారెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. 20 మంది కౌన్సిలర్లు హాజరైనారు.

కమీషనర్ ముందుగా కౌన్సిలర్లకు వింగుచేసి, సిబ్బంది తరపున చెయిర్మన్‌కు పుష్పమాల సమర్పించారు. కౌన్సిలర్లుకూడా శ్రీ జయరామారావుకు పుష్పమాలలు సమర్పించి, పురవీధులలో ఊరేగించారు.

మద్రాసు పెన్సిల్ ఫాక్టరీ ని

ప్రపంచ సమస్యల పరిష్కారానికి సంప్రదింపుల మార్గమే శరణ్యం

అధినాయకసభ జరగాలని బ్రిటిష్ ప్రధానమంత్రి సూచన

స్కార్‌బర్గ్ (ఇంగ్లండు), అక్టోబర్ 15: ప్రపంచ సంఘర్షణ అంతం కావటానికి సంప్రతింపులే శరణ్యం. అణుయుగంలో యుద్ధం సమస్యా పరిష్కార మార్గంకాదు సరికదా పరస్పర సర్వనాశనానికి దారితీస్తుంది. నిరాయుధీకరణవంటి ప్రముఖ సమస్యను బహుళ సంఖ్యాకులు చర్చించటంవల్ల స్థూలమైన సూత్రాలు ఏర్పడుతాయి. అందువల్ల ప్రయోజనం లేదు. కొద్దిమంది మేధావులు ఈ సమస్యను చర్చించాలి. ఈ సందర్భంగా విఫలమైన అధినాయకసమావేశాలనుగూర్చి ఆక్రోశించి ప్రయోజనం లేదు. జర్మనీ సమస్యపైనా తదితర సమస్యలపైనా అధినాయకసమావేశం జరగాలి' అని బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ అన్నారు.

బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ వార్షిక సమావేశానంతరం జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ మాక్మిలన్ ఐక్యరాజ్యసమితిలో తమ అనుభవాలనూ, నిరాయుధీకరణ అధినాయక సమావేశాలు, బెర్లిన్ సమస్యా పరిష్కారం మొదలైన అనేక విషయాలను ప్రస్తావించారు. శ్రీ ఐసెన్‌హోవర్, శ్రీ నెహ్రూ, శ్రీ కృశ్చేవ్‌లతో తాము జరిపిన చర్చల తీరును కూడా శ్రీ మాక్మిలన్ ఈ సభలో వివరించారు.

"ఐక్యరాజ్య సమితి, సమావేశానికి వచ్చిన నాయకులను చూస్తుంటే చాలా ఆశాజనకంగా గోచరించింది. కామన్వెల్త్ ప్రధానులు, మెంజీస్, డిఫెన్‌బేకర్, నాన్ మొదలైన అనుభవజ్ఞులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

'నేను శ్రీ నెహ్రూతో అత్యంత సన్నిహితంగా సుదీర్ఘకాలం చర్చలు జరిపాను.'

'మనవర్గంలో యువకులైన ఘనా ప్రధాని డాక్టర్ న్క్రుమా, సైగీరియా ప్రధాని అబూబేకర్ కూడా వచ్చారు.

'పద్దతులలోనూ ఏవిషయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి అనే విషయాలలోనూ అభిప్రాయభేదాలు ఉండవచ్చు. కాని మన విశ్వాసాలకు మూలకారణమైన ఆదర్శం ఒకటే. ఆదర్శం విషయంలో భిన్నాభిప్రాయంలేదు. ఆయా కామన్వెల్త్ దేశాల ప్రతినిధులు సమితి సమావేశంలో పాల్గొనటమే సామ్రాజ్యవాదంపైనా, వలసరాజ్యాల విధానంపైనా జరిగిన ఆరోపణలకు సమాధానం' అని శ్రీ మాక్మిలన్ అన్నారు.

ఐక్యరాజ్యసమితి అనుభవాలను వివరిస్తూ 'అది ఒక మరపురాని అద్భుత అనుభవం' అని శ్రీ మాక్మిలన్ అన్నారు.

'మే' నెలలో జరిగిన అధినాయక సమావేశ వైఫల్యాన్ని వివరిస్తూ శ్రీ మాక్మిలన్ ఇలా అన్నారు.

'నేను ఆ సమావేశంకొరకు చాలా కృషి చేశాను. కాని నా కలలు కల్లలయ్యాయి. అదొక విషాదాంతంగా పరిణమించింది. ఏది ఏమైనా విఫలమైన అధినాయక సమావేశాలను గురించి బాహాటంగా మంచిదికాదు. రాబోయే పరిణతిని ధైర్యంగా ఎదుర్కోవటానికి సిద్ధపడాలి. భవిష్యత్తులో రానున్న పురోభివృద్ధికి ఎగురు చూడాలి.

'మే నెల నుండీ అంతర్జాతీయ పరిస్థితి చెప్పుకొదగినంతగా చెడిపోయిన మాట వాస్తవం. ఈ విషయాన్ని కొదనటం కేవలం తెలివి తక్కువౌతుంది.

ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభను కేవలం ప్రచార సాధనంగా వాడటంవల్ల ఈ పరిస్థితి మరీ దిగజారిపోయింది. సంప్రతింపులు విఫలం కావటమే దీనికి కారణం.

జర్మనీ, బెర్లిన్ సమస్యలు

ఆ విషయం ఎలా ఉన్నా మళ్ళీ గత వసంతకాలంలో మన భావాలు ఎలా ఉన్నాయో ఆ పరిస్థితికి వెళ్ళటానికి మనం ప్రయత్నించాలి. జర్మనీ, బెర్లిన్ సమస్యలపై సంప్రతింపులు తిరిగి ప్రారంభం కావాలి.

'నేను ఒకటి రెండు పర్యాయాలు శ్రీ కృశ్చేవ్‌తో సంప్రతింపులు జరిపాను. మా సంప్రతింపుల సారాంశాన్ని ఆయన ధోరణిలో ఆయన పత్రికా విలేఖరులకు వెల్లడించారు. నేను మాట్లాడిన సమాచారపు నివేదికను తిరిగి పరిశీలించాను. కొన్ని సందర్భాలలో నాకు కొద్దిగా ఆశ్చర్యం వేసింది.

శ్రీ కృశ్చేవ్ తన సమాజ ధోరణిలో మా ప్రసంగానికి కొన్ని హంగులు కలిపి వెల్లడించినా మా సంభాషణల తీరునూ, అభిప్రాయాలనూ మాత్రం వేరొకవిధంగా వెల్లడించలేదని అనుకుంటాను.

బెర్లిన్ సమస్యనూ, జర్మనీ సమస్యనూ జర్మనీప్రజల అభీష్టాల కనుగుణంగా సంప్రతింపులద్వారా పరిష్కరించాలనీ ఈసందర్భంగా బలప్రయోగం అవాంఛనీయమనీ నేను శ్రీ కృశ్చేవ్‌తో చెప్పాను. ప్రాక్ పశ్చిమజేశాలకు ఇదొక సమానదకరమైన సమస్య. ఈ సమస్య సందర్భంగానూ, తదితర సమస్యలు చర్చించటానికి ఒక అధినాయక సమావేశం జరుగాలి. నా భాగస్వాములు అంటే అమెరికా, ఫ్రాన్సులు ఇందుకు సమ్మతిస్తే నేను ఈ సమావేశానికి అత్యంతసుముఖుణ్ణి.

'ఈవిషయాన్ని ఉభయులకూ అంతరంగికంగానూ బహిరంగంగానూకూడా తెలియచెప్పాను గత మే నెలలో పారిస్ నుండి పాశ్చాత్యఅగ్రరాజ్యాలు మూడూ ఒక సమిష్టి ప్రకటనద్వారా యీ విషయాన్ని ఆమోదించాయి' అని శ్రీ మాక్మిలన్ అన్నారు.

నిరాయుధీకరణ విషయం ప్రస్తావిస్తూ ఇటీవల బ్రిటిష్ లేబర్ పార్టీ ఒకతీర్మానం చేసిందనీ, లేబర్ పార్టీ నాయకత్వపు సలహాలకు వ్యతిరేకంగా చేయబడిన యీ తీర్మానంలో బ్రిటన్ మరొకరితో ప్రమేయంలేకుండా తనంతతానుగా ఆయుధవిసర్జన చేయాలని ప్రతిపాదించబడిందనీ వివరిస్తూ బ్రిటన్‌లోని గృహకల్లోలాలమూలంగా చేయబడినఇలాంటి తీర్మానాలనుచూసి మోసపోవలదని శ్రీ మాక్మిలన్ ప్రపంచాన్ని అభ్యర్థించారు.

శ్రీ మాక్మిలన్ ఇంకా ఇలాఅన్నారు.

'నిరాయుధీకరణ విషయంలో పురోగతి చాలమందంగాఉంది. అసలువిషయమేమిటంటే ఈ సమస్యనుఎవరూముఖ్యంగాభావించలేదు. సంఘంవెనుకసంఘం నియమించబడుతూ ఉంది. పథకం తర్వాతి పథకం తియారౌతూ ఉంది. కాని సాధించింది లేదు. ఏ సంఘమైనా నిజంగా కృషిచేయటానికి పూనుకుంటే రమ్యా నిష్క్రమించింది.

మన విధానం స్పష్టంగా ఉంది. మనకు కావలసింది నిరాయుధీకరణకాని అందుపై వాద ప్రతివాదాలు కావు. నిరాయుధీకరణకుసంప్రతింపులుజరగాలి ఐక్యరాజ్య సమితిలో ఈ సమస్య వచ్చింది. నిజమే. వారికి కూడా ఇందులో ఆసక్తి ఉంది. కాని వంద దేశాలు చర్చిస్తే జరిగే నిర్ణయాలు చాల స్థూలంగా ఉంటాయి. అందువల్ల ప్రయోజనం లేదు. కొద్దిమంది మేధావులు ఈ సమస్యను చర్చిస్తే ప్రయోజనం ఉంటుంది.

తటస్థ రాజ్యాలకు పాశ్చాత్యుల ఆసరా

ఆయుధ ప్రతిపత్తి కలిగినఅగ్రరాజ్య కూటములు రెండు ఉన్నాయి. ఒకటి కమ్యూనిస్టు రాజ్యాలు. రెండు పాశ్చాత్యప్రజాస్వామ్య రాజ్యాలు. మనం పాశ్చాత్యుల పక్షాన ఉంటాం అనేది నిర్వివాదాంశం.

ఇక తటస్థ రాజ్యాలవారున్నారు. వీరి తాటస్థ్యాన్ని కాపాడుతున్నది పాశ్చాత్యుల ఆధిక్యత, అధికారమూ, సైనిక సంఘాలు మాత్రమే అని లేకపోతే ఈ తటస్థులు తాటస్థ్యాన్ని కొనసాగించగలరా అని నన్ను నేనే ప్రశ్నించుకుంటాను.

ప్రస్తుతం ప్రపంచంలో ఉన్న సంఘర్షణ అంతం కావాలి ఎలా దీనికి రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి. బలప్రదర్శన అయితే ఈ అణుయుగంలో బలప్రదర్శన పరస్పర సర్వనాశనంలో ప్రతి ఫలిస్తుంది. అప్రయోజకరమైన విధానం. రెండు సంప్రతింపులు.

తగినంత శాంతి అవకాశాలు లభిస్తే మన లక్ష్యం జయించి తీరుతుంది. ఆధ్యాత్మికంగా గానీ, భౌతికంగా కానీ, నైతికంగా కానీ మనం అధికులం. శాంతియుతమైన సంప్రతింపుల వల్ల క్రమేపీ జరిగే పరిణామంలో మన ఆదర్శాలు జయించితీరాలి. ఈ విషయంలో మనకు నమ్మకం లేకపోతే మనం ప్రజాస్వామ్య వాదులం కానీ క్రైస్తవులం కానీ కాదు.

తన జీవితి విధానంగొప్పదనుకుంటాడు శ్రీ కృశ్చేవ్ శాంతియుతసహజీవనావకాశం లభిస్తే కాలక్రమేపీ తన సిద్ధాంతానికి యుద్ధంలేకుండా నేవిజయం లభిస్తుందని అతని ఆశయం మావ్ చౌ ఎన్‌లైలు ఈ విషయాన్ని అంగీకరించగలయుద్ధమే పరిష్కార మార్గం అంటారు వారు. ఇదే చైనా-రష్యాల మధ్య సంఘర్షణ,

ఈ తగాదాలో తల దూర్చటానికి నేను సాహసిస్తే నైనా అభిప్రాయాల కన్నా గమ్యాభిప్రాయాలేపరిణామిస్తాయని చెప్పి తీరాలి" అని శ్రీ మాక్మిలన్ అన్నారు.

300 తులాల గంజాయి స్వాధీనం

మధురై, అక్టోబర్ 15: ఇక్కడ నేటి సాయంత్రం ముగురి వద్దనుండి 300 తులాల 'గంజాయి' పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీళ్ళను అరెస్టుచేసి స్థానిక సబ్-మేజస్ట్రేట్ ముందు హాజరుపరచారు. జైలులో ఉంచవలసిందిగా మేజస్ట్రేట్ ఉత్తర్వు చేశారు.

బుచ్చిరెడ్డిపాలెంలో చోరీ

(1 వ పేజీ తరువాయి)

14 వ తేదీన కుక్కతోపాటు వీరిక్కడికివచ్చి ఉన్నారు. పోలీస్‌కుక్క హంతకుణ్ణి పట్టుకున్నది. పైలభియోగంలో పోలీస్‌కుక్క "ఫ్రిఫ్" చూపిన ప్రజ్ఞను చూచి ఆ కుక్కను ఇస్కపాలెం గ్రామానికి గూడా తీసుకొని పోయారు. దొంగతనం జరిగిన ఇంటికి కుక్కను తీసుకొని పోగా దొంగ అడుగు ముద్రలను అదివాసన చూసింది. తరువాత అది అక్కడికి ఒక మైలుదూరంలో ఉన్న బుచ్చిరెడ్డిపాలెం పోలీస్ స్టేషనుకు వెళ్ళి, స్టేషన్ దగ్గర ఉన్న వి. కొండయ్యఅనేవ్యక్తిని పట్టుకున్న సిమ్మట కొండయ్యను రెండుమైళ్ళదూరంలో ఉన్నతన గుడిసెకు పంపించారు. కుక్కకు కొండయ్య అడుగు ముద్రలు మళ్ళీ వాసన చూపించారు. ఆ అడుగు ముద్రలను వాసన చూపిన తరువాత అది కొండయ్య వెళ్ళిన దారినే అతని గుడిసెవద్దకు వెళ్ళి మళ్ళీ అతనిని పట్టుకున్నది. పోలీసులు ఇంకా దర్యాప్తు జరుపుతున్నారు పోయిన నగలు మాత్రం ఇంతివరకు దొరకలేదు.

పారిశ్రామిక నగరాల నిర్వహణ

హైదరాబాదు, అక్టోబర్ 15: రాష్ట్రంలో పారిశ్రామిక నగరాల నిర్వహణనుగూర్చి పరిశీలించుటకు పరిశ్రమల శాఖ డైరెక్టరు అధ్యక్షుడుగా తొమ్మిది మంది సభ్యులతో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఈ ఉపసంఘంవారు జట్లుగా ఏర్పడి పారిశ్రామిక నగరాలను చూచి రెండు నెలల్లో ప్రభుత్వానికి నివేదిక అందజేస్తారు. ఈ సంఘంలో అయిదుగురు ఉద్యోగులు నలుగురు అనధికారులు సభ్యులుగా వున్నారు.

కాశ్మీర్‌పై నెహ్రూ ప్రకటన ఆలోచించిచేసినదికాదుట

పాకిస్తాన్ మౌనానికి కారణం: విదేశాంగమంత్రి కాదిర్ వివరణ

రావల్‌పిండి, అక్టోబర్ 15: "భారతప్రధాని శ్రీ నెహ్రూ పాకిస్తాన్ సందర్శించిన సందర్భంలో కాశ్మీర్ సమస్యను మరింత జాగ్రత్తగా ఆలోచించగలమని వాగ్దానం చేశారు. కాని ఆలోచించుకోవటానికి తగిన వ్యవధి తీసుకోకుండానే న్యూయార్కు వెలివిజన్ ప్రసంగంలో కాశ్మీర్ సమస్యపై ప్రకటన చేశారు. అందువల్ల నే శ్రీ నెహ్రూ ప్రకటనపై మేము మౌనంగా ఊరుకున్నాం" అని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ మంజూర్ కాదిర్ వెల్లడించారు.

పాకిస్థాన్ విదేశాంగవిధానంపై చేసిన ఒక రేడియో ప్రసంగంలో శ్రీ కాదిర్ ఇంకా ఇలా అన్నారు.

"శ్రీ నెహ్రూ ప్రకటనకు సమాధానం ఇవ్వవలసిందని నాకు దేశం నలుమూలల నుండి ఉత్తరాలు వచ్చాయి. ఉత్తరాలు కావవి. బెదరింపులు. పత్రికా వ్రాతలు నానుటూ తిరిగారు. సుదూరప్రదేశాలనుండి అనేకులు నాకు టెలిఫోన్ చేశారు. అంతరిలక్ష్యమూ ఒకటే. కాని ఒక్క విషయం. పాకిస్థాన్‌నుండి వెళ్ళిన మనునాథే భారత ప్రధాని న్యూయార్కుకు బయలుదేరారు. అక్కడ ఆయనకు అవిరళ కార్యక్రమం ఏర్పాటై వుంది. నిజానికి ఆయన వాగ్దానంచేసిన విధంగా కాశ్మీర్ సమస్యా పరిష్కారాన్ని గురించి ఆలోచించేతీరిక ఆయనకు లభించికముందే కాశ్మీర్ విషయంపై ఆయనను ప్రశ్నించటం జరిగిందని అన్నారు శ్రీ కాదిర్.

శ్రీ కాదిర్ తమ రేడియో ప్రసంగంలో పాకిస్తాన్ అధ్యక్షుడు కాశ్మీర్ సమస్యపై చేసిన ప్రసంగాలను మాత్రం ప్రస్తావించలేదు.

కాంగ్రెస్ కేంద్రపార్లమెంటరీ బోర్డుకు ఎన్నికపద్ధతి

రాయపూర్ సమావేశంలో చర్చకు సోషలిసు ఘోరం సవరణలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 15: వచ్చే రాయపూరి సమావేశంలో కేంద్ర ఎన్నికసంఘం సభ్యుల ఎన్నిక, వచ్చే సంవత్సరంనుండి కార్యనిర్వాహక సంఘంలోని మూడోవంతు సభ్యుల ఎన్నిక ఓటు బదలాయింపు పద్ధతిని జరుపాలని కాంగ్రెసు సోషలిస్టు ఫోరమ్ అఖిలభారత కాంగ్రెసు సంఘానికి సూచించిందని ఆ ఫోరమ్ ప్రతినిధి తెల్పారు.

అక్టోబర్ 29, 30 తేదీలలో అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశము రాయపూర్‌లో జరుగుతుంది. కార్యనిర్వాహక సంఘంకు మూడోవంతు సభ్యుల ఎన్నిక జరిపేందుకు ప్రతిపాదించబడిన అధికార సవరణను చర్చిస్తుంది. కేంద్ర ఎన్నిక సంఘానికి రెండు సభ్యులను ఎన్నుకుంటుంది. కేంద్ర ఎన్నికసంఘంలో తిక్కిన వారంతా పార్లమెంటరీ సంఘంసభ్యులు.

"కార్యనిర్వాహకసంఘంకుమూడోవంతు సభ్యుల ఎన్నుకునే పద్ధతి సవగణలో గాని, కేంద్ర ఎన్నిక సంఘంకు సభ్యుల ఎన్నుకు నేపద్ధతి నియమావళిలో కాని పేర్కొనబడలేదు.

ప్రదేశ్ కాంగ్రెసు స్థాయిలో ఎన్నికసంఘాలకు సభ్యులను మూడింట రెండువంతుల మెజారిటీతో ఎన్నుకోవచ్చు, అలాపాధ్యపడకపోతే ఓటు బదలాయింపు పద్ధతిని ఎన్నుకునేపద్ధతిని స్పష్టపరచాలని, ఓటు బదలాయింపు పద్ధతిని జరుపాలని కాంగ్రెసు సోషలిస్టు ఫోరమ్ భావిస్తున్నది" అని ప్రతినిధి తెల్పారు.

కొందరు రాష్ట్ర మంత్రులతో సహా కాంగ్రెసు సోషలిస్టుఫోరమ్ సభ్యులు క్రింద కనుబరచిన అనధికార తీర్మానాలను రాయపూర్ సమావేశంలో చర్చకు ప్రతిపాదించారు.

(1) ప్రణాళికల అమలు జరుపడంలో ఏర్పడే క్రొత్త బాధ్యతల నిర్వహణకు వీలుగా కాంగ్రెసు కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమాన్ని తయారుగా చేసేతగుకు ఒక సంఘంను నియమించాలి. భావనగర్ లో జరిగే సమావేశానికి నివేదికను అందజేగవలసిందిగా ఈ సంఘాన్ని కోరవచ్చు.

(2) లక్ష్యసాధనకై క్రియాపరత్వంగా కృషి జరిగే వాతావరణాన్ని కల్పించేందుకు, మండల కాంగ్రెసు సంఘం మొదలుకొని ప్రతి కాంగ్రెసు సంఘం పదవీ స్వీకారం చేసిన వెంటనే రెండు సంవత్సరాల కార్యక్రమాన్ని తయారుగా చేయాలి. పదవీకాలాంతంలో ఏమేమి పనులు జరిపింది తెల్పాలి.

(3) అధిక ఆర్థిక సమానత్వం, సాంఘిక చలనము కల్పించేందుకు మూడవ ప్రణాళికలో తీసుకోవలసిన చర్యలను సూచించేందుకు ఒక సంఘంను నియమించాలి.

అక్టోబర్ 28 వ తేదీన మూడవ ప్రణాళికపై కాంగ్రెసు సోషలిస్టు ఫోరమ్ సదస్సు జరుపుతుంది.

ఎ. ఐ. సి. సి. సమావేశంలో చర్చకు రాగల కాంగ్రెసు వ్యవస్థకు సంబంధించిన, ఇతర విషయాల దృష్ట్యా సమావేశాన్ని రెండు దినాలనుండి 3 దినాలకు పొడగించవలసిందిగా పై ఫోరమ్ సభ్యులు కాంగ్రెసు అధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్ అధ్యక్షపదవి ఐక్యసంఘటనధోరణి

(1 వ పేజీ తరువాయి)

పడు ఢిల్లీనుంచి వచ్చాక ప్రకటించడంతో మరి ఢిల్లీలో జరిగిన ఒప్పందం అంతరం ఏమిటని అభిజ్ఞులు ప్రశ్నిస్తున్నారు. అంతేగాక ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షపదవికి తక్షణమే శ్రీ నరోత్తమ రెడ్డి రాజీనామా ఇస్తేగా మరో మాట మాట్లాడమని ఐక్యసంఘటనవారు భీష్మించుకున్నారు. ఇంతిటితో తగాదాలు అన్నీ అంతమైపోయే పక్షంలో నే శ్రీ నరోత్తమరెడ్డి గారి రాజీనామా ఇవ్వడానికి సంసిద్ధత తెలిపారని, శ్రీ పల్లంరాజుగారిని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నుకోడానికి ఉభయవర్గాలు అంగీకరించినవనీ, ముఖ్యమంత్రి ప్రకటించిఉన్నారు.

ఒకవంక ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ ఎ. సత్యనారాయణరాజు, మిగతా కొందరు మంత్రులు శ్రీ పల్లంరాజుగారిని వారి బసలోచూసి ఢిల్లీలో జరిగిన పరిస్థితులన్నీ ఎగుకపర్చారు. ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి బసలో శ్రీ వి. బి. రాజు శ్రీ జె. వి. నరసింగరావు ప్రభృతులు సమావేశమై ఐక్యసంఘటనవారి భవిష్యత్తును గురించి, అనుదినము సమాలోచనలు చేస్తున్నారు

నరోత్తమరెడ్డి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షపదవికి ఈ నెలాఖరులోగా రాజీనామా ఇచ్చేట్లయితే పల్లంరాజు పేరుకు కట్టుబడి ఉంటామని, లేకపోతే అధిష్ఠానవర్గం సూచించే ఇంకో పేరు అలోచనలోకి వస్తుందని ఐక్యసంఘటన నాయకులు చెబుతున్నారు. శ్రీ పల్లంరాజుగారి ఆరోగ్యం పెద్దభారాన్ని స్వీకరించడానికి తగినంతి స్థయంగా లేదు. కనక వారు ఆ భారాన్ని స్వీకరించరని కొందరు మిత్రులు, విధిగా స్వీకరించాలని మరికొందరు మిత్రులు సలహా ఇస్తున్నారు.

ఢిల్లీలో ఉభయవర్గాల మధ్య శ్రీ

గుప్తా, సంపూర్ణానంద్‌లకు పార్లమెంటరీబోర్డు పిలుపు

చర్చలు విఫలమైతే శ్రీ ప్రకాశ రాష్ట్ర ముఖ్యమంత్రి కాగల అవకాశం

న్యూఢిల్లీ, అక్టోబరు 15: ప్రదేశ్ కాంగ్రెస్ నాయకత్వం గురించి ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించే నిమిత్తం ఢిల్లీకి చర్చలకు రావలసిందని కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ సంపూర్ణానంద్‌ను, ప్రదేశ్ కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడు శ్రీ సి. బి. గుప్తాను కోరింది. 18 వ తేదీన జరిగే బోర్డు సమావేశంలో ఈ విషయాలు చర్చకు రాగలవు.

ఒకవేళ చర్చలు విఫలమైతే ప్రస్తుతపు మహారాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి స్వీకరించవచ్చునని ఊహాగానం చేస్తున్నారు.

ముఖ్య మంత్రి పదవికి రాజీనామా చేసేందుకు అనుమతి యివ్వవలసిందని గట్టిగా కోరుతూ డా॥ సంపూర్ణానంద్ లేఖ వ్రాయడంతో సమస్య మరింత తీవ్రరూపం దాల్చింది. ఆయన ప్రత్యర్థి శ్రీ సి. బి. గుప్తా రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షునిగా ఎన్నిక కావడమే ఆయన నిర్ణయానికి కారణం.

శ్రీ గుప్త వర్గం, ఉత్తర ప్రదేశ్ లెజిస్లేచర్ నాయకుడుగా డా॥ సంపూర్ణానంద్ వుండి ముఖ్య సమస్యలపై వాదులాడకుండా వుండేందుకు అంగీకరించే పక్షంలో రాజీ సాధ్యమంటున్నారు.

శ్లేబర్ సమక్షంలో పదమూడు గంటల సేపు చర్చలు జరిగాయి. ఈ చర్చలలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ సత్యనారాయణరాజు, ఆర్థికమంత్రి, శ్రీ బ్రహ్మానంద రెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నరోత్తమరెడ్డి, కార్యదర్శి శ్రీ వి. బి. రాజు పాల్గొన్నారు. కొంతిసేపు రంగారెడ్డి కూడా పాల్గొన్నారు.

గతాన్ని విస్మరించి, ఉభయ వర్గాలకు అంగీకారమైన వ్యక్తిని, ప్రధానంగా ముఖ్యమంత్రి విశ్వాసాన్ని చూరగొన్న వారిని అధ్యక్షులుగా ఎన్నుకోవాలని నిర్ణయం చేసుకున్నారు. ఈ సందర్భంలో ఐక్యసంఘటనవారి పక్షాన శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య పేరును సూచించగా, అధికారపక్షం శ్రీ అన్నే అంజయ్య పేరును సూచించింది. అది ఉభయులకూ అంగీకారం కాలేదు.

మంత్రి శ్రీ ఎం. నరసింగరావు పేరును ఐక్య సంఘటనవారు సూచించగా శ్రీ మొసలికంటి తిరుమలరావు పేరును అధికార వర్గంవారు సూచించారు ఈ రెండుపై ఒప్పందం కుదరలేదు. తర్వాత పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ సత్యనారాయణ రాజును అధ్యక్షుడుగాను, ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి కార్యదర్శిగాను రాజీ నెరుపుదామని అధికారపక్షం సూచించగా అందుకు రెండవవర్గం అంగీకరించలేదు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షులుగా, శ్రీ సత్యనారాయణ రాజు కార్యదర్శిగా అధికారపక్షం సూచించినప్పటికీ, అవతలవర్గం అంగీకరించలేదు. తరువాతి శ్రీ మల్లిపూడి పల్లంరాజు పేరును కాంగ్రెసు అధ్యక్షులే సూచించినట్లును, దానిపై శ్రీ పల్లంరాజు గారి ఆరోగ్యం బాగుండనందున వారిని ఈ విషయంలో ఒత్తిడి చేయడం మంచిదికాదని, అయినా వారిని స్వయంగా విషయము కనుక్కొని చెపుతామని ముఖ్యమంత్రి, అధికారపక్షం వారు తెలిపినట్లు తెలుస్తున్నది. ఆ రోగ్య కారణాలవల్ల కాని ఒక వేళ పల్లంరాజుగారు అంగీకరించని పక్షంలో ముఖ్యమంత్రికి విశ్వాసపాత్రుడైన వారిపేరును మరొకరిని, శ్రీ యు. ఎన్. ఢేబర్ సూచిస్తారని అంటున్నారు.

18 న అధిష్ఠానవర్గం నిర్ణయం

ఆంధ్ర కాంగ్రెస్ తగాదాలు తేల్చివేయాలని పట్టుదల

న్యూఢిల్లీ, అక్టోబరు 15: కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు అక్టోబరు 18 వ తేదీన సమావేశమైనప్పుడు ఆంధ్ర, మైసూరు కాంగ్రెసు తగాదాల సందర్భంలో నిర్దుష్టమైన నిర్ణయము చేయగలరని తెలుస్తున్నది.

సాధారణ ఎన్నికలు దగ్గర పడుతున్నందున ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలలో ఏమాత్రం జాప్యం జరిగినా పార్టీ పరిస్థితి తీర్చిదుకొనవచ్చునని అధిష్ఠానవర్గమువారు అభిప్రాయపడుతున్నారు.

మైసూరుకు సంబంధించినంతవరకు మిశ్రమ మంత్రివర్గము ఏర్పాటుచేయాలనే ఆలోచనతో వున్నట్లు ఈ ఏర్పాట్లు ఎక్కువమంది కాంగ్రెస్ సభ్యులకు అంగీకారయోగ్యముగా వుండగలదని భావిస్తున్నట్లు కనిపిస్తున్నది.

వ్యక్తిరేక వర్గనాయకుడు మాజీముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య ఇవాళ ప్రధానమంత్రిని మరొకపారి కలుసుకొని మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు తగాదా విషయంలో ఈసారి పార్లమెంటరీబోర్డు ఖచ్చితముగా వ్యవహరించ దలచినట్లు కనిపిస్తుంది అగ్రనాయకులు ఆమోదం పొందిన రాజీ ప్రతిపాదనను అంగీకరించకపోతే బోర్డువారు శ్రీ నరోత్తమ రెడ్డిపై అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనకు అంగీకరింతగలరని అనుకుంటున్నారు.

బెదరిన ఏనుగు బీభత్సం

అమ్మగూడాబాద్, అక్టోబర్ 15: ఎదురుగా టపాకాయ ప్రేలగా బెదరిన ఏనుగు జనసమ్మర్దమైన రాజ్ పూర్ ప్రాంతి ప్రజలను గగ్గోలు పరచింది. ఏనుగు ఆర్భాటానికి భయపడి పురపాలక సంఘం నిర్వహిస్తున్న బస్సునుండి ప్రయాణికులు దిగి పరుగెత్తారు. ఎర్రగా కనపడిన ఆ బస్సుపైబడి నానాహంగామాచేసి రోడ్డువెంట పరుగెత్తింది. బస్సు దెబ్బతిన్నది.

దారిలో 13-14 ఏండ్ల మధ్య వయస్సుగల బాలుని ఏనుగు దంతాలతో ఎత్తి విసిరివేసింది. ఆ అబ్బాయి గాయపడ్డాడు. తర్వాత మావటి ఏనుగును అదుపులోకి తెచ్చాడు. ఈ ఏనుగు జగన్నాథ దేవాలయానికి చెందినది.



ఆంధ్ర ఏజెంట్లు:
ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్, బకింగ్ హాంపేట, విజయవాడ.

అమ్మకపు నోటీసు

మూడవ బటాలియన్ ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక సాయుధదళముకు చెందియున్న ఆరు లారీలు యీ క్రింద నుదహరించిన కాలములయందు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక సాయుధదళము యూనిట్ విశాఖపట్టణము ఆవరణలో వేలము వేయబడును. సదరు వేలములో పాడదలచుకొనువారు యీ లారీలను ఏ పనిచేయదినమునైనా ఉదయము పదిగంటలనుండి పండ్రెండు గంటలవరకు సదరు బటాలియన్ ఆవరణలో తనిఖీ చేసుకొనవచ్చును.

షరతులు

సదరు అమ్మకము హైదరాబాదు ట్రాన్సుపోర్టు కమీషనరువారి సమ్మతి ననుసరించి జరుపబడును. వేలములో నెగ్గినవారు వెంటనే వేలము సొమ్ములో 25% ధరావత్తు కట్టవలెను. హైదరాబాద్ ట్రాన్సుపోర్టు కమీషనరుగారిచే అమ్మకము దృఢపరచబడినట్లుగా తెలియపరచిన ఒక వారములో మిగతాసొమ్ము కట్టవలెను. ఈ షరతు ప్రకారము మిగతా ధనము సకాలములో కట్టనియెడల పూర్వము కట్టిన ధరావత్తు గవర్నమెంటువారిచే రద్దుపరచబడును. తిరిగి వేలములో సదరు లారీ అమ్మబడును. రెండవసారి వేలములో కల్గిన నష్టము మొదటి వేలములో నెగ్గినవానియొద్దనుండి వసూలు చేయబడును.

బండ్లు వివరము - అమ్మకాలము

బండి నెంబరు	నిర్మాణము	నమూనా	కాలము	వేలము రోజు
APT 2095	8 టన్నుల ఫోర్డు	1948	10-00 Noll	25-10-60
APT 2056	8 టన్నుల షెవర్‌లట్	1948	10-00 Noll	25-10-60
APT 2054	8 టన్నుల ఫోర్డు	1948	10-00 Noll	31-10-60
APT 2094	8 టన్నుల ఫోర్డు	1948	10-00 Noll	31-10-60
APT 2049	8 టన్నుల ఫోర్డు	1948	10-00 Noll	7-11-60
APT 2051	8 టన్నుల ఫోర్డు	1948	10-00 Noll	7-11-60

ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక పోలీసు 8 వ బటాలియన్, వైజాగ్.

(బి. నాగిరెడ్డి)
కమాండెంటు.

రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు

THE GOLDEN FIREWORKS INDUSTRIES
SIVAKASI.

మీరు గమనించి,
మా ప్రఖ్యాతి చెందిన
'ఒంటె' మార్కు
క్రాకర్లు, స్పార్కర్లు, యింకా అనేక రకములైన వింత వింత తమాషా ఫైర్ వర్క్సు అడిగి తీసుకొనండి.
అన్ని షాపులలో లభించును.
ది గోల్డన్ ఫైర్‌వర్క్సు ఇండస్ట్రీస్
పి. బి

తిరుమల తిరుపతి దేవస్థానం
శ్రీవేంకటేశ్వర మహాత్మ్యం (పురాణం)
రోజూ 5 ఆటలు

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు
5 వ సంపుటము వ-ళ్ళి రు. 10
6 వ సంపుటము శ-శౌ రు. 10
7 వ సంపుటము వ-వై రు. 10
ఏడవ సంపుటము రు. 10 చెల్లించి తీసికొనువారికి మిగిలిన భాగము ఉచితముగ పంపబడును. కార్యదర్శులు, ఆంధ్ర సాహిత్య పరిషత్తు, కాకినాడ.

పిలింస్ డివిజన్
వార్తా చలనచిత్ర ప్రదర్శనలు
ఈ వారములో: విశ్వవిద్యాలయ విద్యాభివృద్ధి, పోలీసు ఆఫీసర్ల శిక్షణ, టిస్టా పాడుగుబా (కలర్), రహదార్లపై అవసరసహాయం, మధ్యప్రదేశ్, మరియు ఇటలీభారతి వార్తా చలనచిత్రాలు. పోను, మంగళ, బుధ, గురువారములలో సా॥6గం॥లకు. పిల్లలథియేటర్లు (మాంట్ రోడ్డు.) ప్రవేశము 25 న. పైసలు.
DA 60/467.

ది ఈస్ట్రన్ షిప్పింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,
మద్రాసు-నాగపట్నం/స్ట్రైయిట్స్
"స్టేట్ ఆఫ్ మద్రాస్"
తేదీ 19-10-60న మద్రాసునుండియు తేది20-10-60 నాగపట్నంనుండియు బయలుదేరును మద్రాసులో ఓడ దొక్కు యేర్పాట్లు వార్తుళ్ళలో ఉదయం 11 గంటల నుండి ప్రారంభిమగును. కాక సా॥4గంటలకు రేవువదలును.

కరెన్సీని ఇండియానుండి విదేశాలకు తీసికొనిపోవుటకుగాని, విదేశాల నుండి ఇండియాకు తెచ్చుటకుగాని రు 75 లకు పరిమితముచేస్తు, యిటీవలనే రిజర్వుబ్యాంకు జారీచేసిన నష్టములు విషయము ప్రయాణీకుల ప్రత్యేక గమనికకు తీసికొని రావలసినది ఈ నిబంధన విదేశ కరెన్సీకి వర్తింపదు కస్టమ్స్‌వారికి యెఱుకపర్చి, విదేశీ కరెన్సీ యెంత మొత్తమైన తేవచ్చును పైనోటిఫికేషన్ కాపీ మా ఆఫీసునందు చూచుకొనవచ్చును. ఏజెంట్లు:
కే.పి.వి.పి.కే మహమ్మద్
రాదర్ అండ్ కంపెనీ.
41, లింగిశెట్టివీధి, మద్రాసు-1.
ఫోన్: 4972 తంతి: "Eastshipco"

సి. పి. డబ్ల్యు. డి. మద్రాసు
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మద్రాసు సెంట్రల్ డివిజన్, (నార్త్) సి. పి. డబ్ల్యుడి, కీల్పాకు, మద్రాసు-10 వారు ఇండియా ప్రెసిడెంటు తిరపున సి. పి. డబ్ల్యుడి., రాష్ట్ర) పి.డబ్ల్యుడి., ఎం. ఇ. ఎస్., రైల్వేలు, ఆకాశవాణి, ఆర్మ్డ్ లైన కంట్రాక్టర్లు నుండి "తిమ్మరచర్లలో సవరింపబడిన స్పెషిఫికేషనుల ప్రకారం (5000 టన్నుల కపాసిటీ) ఆహార ధాన్యముల గిడ్డంగులు రెండు (2) కట్టుటకు" 27-10-60 తేదీ మ॥ 3 గంటలవరకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఎస్టిమేటు మొత్తము-రు. 2,79,148. టెండర్లు అదేదినము సా॥ 3-15 గంటలకు తెరవబడును. ఎర్నెస్టుసొమ్ము రు.6479 ఖజానాలో గాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గాని, చెల్లించి పొందిన రశీదు టెండరుకు జతపర్చి పంపవలెను, టెండరుఫారములను ఇతర వివరములను, పై ఆఫీసునుండిగాని, అసిస్టెంటు ఇంజనీరు, సి. పి. డబ్ల్యుడి, బెంగుళూరువారినుండిగాని, సెట్టు 1 కి రు. 15/-ల వంతున (యీ సొమ్ము తిరుగుజమరాదు) కంట్రాక్టర్ల పట్టీలో చేర్చియున్న దాఖలాలు, ఇకాంటాక్టు చెల్లించిన సరిపత్రికలు దాఖలు పర్చి, 25-10-60 తేదీ సా॥ 5 గంటలవరకు చెల్లించి పొందవచ్చును. పైన తెలిపిన ఎర్నెస్టుసొమ్ము చెల్లించని టెండర్లు పూర్తిగా నిరాకరింపబడును.
DA 923(54)/60

జ్ఞాపకం పెట్టుకోండి



మాజ్డా
దీపాలు
దీర్ఘకాలం కాంతివంతంగా
ఉంటాయి
AEI
అసోసియేటెడ్ ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్.
హెడ్ ఆఫీసు 6 ఎవెన్యూ రో. కలకత్తా.
బ్రాంచీలు బొంబాయి, న్యూఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు, కోయంబత్తూరు, కాన్పూరు
AEI/IA 17

ద్వారకా తిరుమలలో విశ్రాంతి భవనం

పశ్చిమగోదావరి కేంద్ర సహకారబ్యాంకు సన్నాహం

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, అక్టోబరు 15: నిన్న కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయంలో జరిగిన బ్యాంకు కార్యవర్గ సమావేశంలో బ్యాంకువారు తమ సాముదాయక నిధి నుంచి రు 6,000/- తిరుమల - తిరుపతి కొండ మీద బ్యాంకు తరఫున ఒక "కుటీరం" నిర్మించేందుకు విరాళంయివ్వడానికి తీర్మానించారు. తిరుపతి దేవస్థానంవారు నిర్వహిస్తున్న 'కుటీర నిర్మాణ పథకం' క్రింద ఈ కుటీరం నిర్మించబడుతుంది. సమావేశానికి బ్యాంకు అధ్యక్షులు శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడు అధ్యక్షత వహించారు.

పశ్చిమగోదావరి జిల్లాలోని ద్వారకా తిరుమలలో ఒక విశ్రాంతి భవనం నిర్మించే నిమిత్తం, బ్యాంకువారు తమ సాముదాయక ప్రయోజన నిధినుండి, జిల్లాలోని ఇతర సహకారసంస్థల సాముదాయక ప్రయోజన నిధులనుండి రు 20,000 లు విరాళంగా వసూలుచేయడానికి నిరయిస్తూ మరొక తీర్మానం చేశారు. ఇందుకు అవసరమైన అనుమతి నిమిత్తం రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రారు అనుమతి పొందడానికి, ఇతర అవసరచర్యలను తీసికొనడానికి అధ్యక్షులకు అధికారమిచ్చారు.

పశుగ్రాసం, మైనర్ ఇరిగేషనులు

మదనపల్లిలో కేంద్ర ఉప మంత్రి శ్రీ కృష్ణప్ప సూచన

మదనపల్లి, అక్టోబరు 15: కేంద్ర వ్యవసాయశాఖ ఉప మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప, రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ఈ ప్రాంతాలలో వ్యవసాయం స్థితిగతులు తెలుసుకొనడానికిగాను నిన్నను ఇక్కడకు వచ్చారు. జిల్లా పరిషత్తు బంగళాలో అధికారులను, అనధికారులను కలుసుకున్నారు. జిల్లా కలక్టరు శ్రీ బషీర్ అహమ్మద్ లిహార్, అసిస్టెంటు కలక్టరు శ్రీ కె. పేపా, స్థానిక శాసన సభ్యులు కూడా ఇక్కడ జరిగిన సమావేశంలో వాల్గొన్నారు.

మదనపల్లి, బాయల్పాడు, పుంగనూరు తాలూకాలలోని కొలమాన పరిస్థితులను రెవెన్యూ అధికారులు మంత్రులకు వివరించారు. ఈ మధ్యను ఇక్కడ స్వల్పంగా పడిన వర్షాలవల్ల కరువు పరిస్థితిలో క్లిష్టత కొంత తొలగిందన్నారు. ఆ తరువాత ఆహార సమస్య, రాయలసీమకు శాశ్వతంగా కరువు బాధా విముక్తికి చర్యలను గురించి చర్చ సాగింది.

ఈ సందర్భంలో మంత్రి శ్రీ కృష్ణప్ప మాట్లాడుతూ ఈ ప్రాంతాలవారు పశుగ్రాసంకోసం ఇతర ప్రాంతాలమీద ఆధారపడుడంకంటే తమ భూములలో నే కొంత భాగంలో పశువులకు మేతనుకూడా పెంచాలని సూచించారు. మైనర్ ఇరిగేషన్ పథకాలకు అంచనాలు ఇవ్వడంలో విద్యుచ్ఛక్తిని వినియోగించే లిఫ్టు ఇరిగేషన్ పథకాలనుకూడా చేర్చాలని, మైసూరులో ఇలా యిచ్చారని సూచించారు. ఈ ప్రాంతాల్లో చౌక డిపోల సంఖ్యను పెంచాలనేదికూడా తాను పరిశీలించగలనన్నారు. (స్వ. వి.)

ఆచంటలో విద్యాశాఖ ఇన్‌స్పెక్టరు కార్యాలయం

కూరుపేరు, అక్టోబరు 15: పశ్చిమగోదావరిజిల్లా ఆచంటలో మొన్నను సబ్జిల్లా డిప్యూటీ ఇన్‌స్పెక్టరు కార్యాలయం ప్రారంభించబడింది. సభకుసమితి అధ్యక్షులు శ్రీ మన్నె వెంకట నారాయణ అధ్యక్షత వహించారు. శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరి సభను ప్రారంభించారు. శ్రీయుతులు కెక్కటి జనార్దనరావు, కె. పద్మనాభరావు, యల్. వి. రామదాసు, మన్నెబుల్లి తిరుపతి రాయుడు ప్రభృతులు ప్రసంగించారు. ఉపాధ్యాయులలో గుట్టు అనే నాటకం ప్రదర్శించారు. పంచాయతీ అధ్యక్షులు శ్రీ గొడవర్తి రామారావు అభివందనాలు చెప్పారు. (స్వ. వి.)

పులిలమధ్య మేకపిల్ల తత్వం

తటస్థరాజ్యాలు విడనాడాలని గినీ అధ్యక్షుని అభిప్రాయం

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 12: ఐక్యరాజ్యసమితిలో కూటమి రహిత సూత్రాన్ని పునరుద్ఘాటించాలని ఆఫ్రికా-ఆసియావర్గం సమావేశంలో మాట్లాడుతూ గినీ అధ్యక్షుడు సెకోవ్ టూరే విజ్ఞప్తి చేశారు.

"ప్రపంచ వ్యవస్థలో "తృతీయ కూటమి"గా తటస్థరాజ్యాలు తయారవ్వాలని ఘనా అధ్యక్షుడు శ్రీ నుక్రుమా చేసిన సూచనను మీరు అంగీకరిస్తున్నారా?" అనే ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ టూరే ఇలా అన్నారు:

"ఆఫ్రికా, ఆసియాల కూటమి ఏర్పాటు చేయాలనే ప్రసక్తి లేనేలేదు. రెండుకూటముల మధ్య తిరుగాడే ఒక పరిశీకరంగా తటస్థరాజ్యాలు మారకూడదనేదే ప్రధాన విషయం."

హైదరాబాద్ హిందీ ప్రచార సభ

'హిందీ ప్రవేశ్' పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, అక్టోబర్ 15: హిందీ ప్రచారసభ (హైదరాబాద్) వారు 1960 సెప్టెంబరులో నిర్వహించిన హిందీ ప్రవేశ పరీక్షలో ఈ క్రిందివారు ఉత్తీర్ణులయ్యారు.

శ్రీ హనుమతివనిస్ బాస్ షా, బోరంగాబాద్ కేంద్రం(825) 95, పి. విజయకుమారి సీతారామారావు, ఇప్పగూడా (1219) 95 మార్కులు తెచ్చుకొని ప్రతిభావంతముగా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనారు.

శ్రీ యం. సత్యవతి బాలాజీరావు (వీరవాసరం) ద్వితీయశ్రేణిలోను, శ్రీ ఎస్. యల్లయ్యవెంకయ్య, యల్లారెడ్డిపేట (1268) చిక్కా కృష్ణస్వామి వరంగల్లు (2184) తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులైనారు.

మొదటి తరగతి

1 8 4 5 19 20 28 30 34 39 40 46 48 50 52 56 58 59 60 63 64 66 68 69 71 72 77 78 82 83 84 85 89 95 98 99.

128 31 32 33 34 35 38 39 40 42 43 44 46 47 48 49 50 51 52 53 54 55 56 57 61 68 79 80 88 94.

231 33 34 40 41 43 44 47 64 65 66 67 68 69 71 78 85 89 92 93.

320 54 55 57 65.

406 15 16 20 21 22 25 28 32 33 35 52 53 64 66 72 74 75 76 77 78 79 80 87 89 90 94 97 98.

501 2 25 30 34 35 36 37 40 45 48 51 74 78

642 52 62 93.

706 13 15 16 18 23 25 26 27 53 69 85 90 92 95 96 97.

803 4 6 7 10 13 14 15 16 25 28 29.

920 40 68.

1011 12 16 22 23 24 30 31 32 33 36 41 44 48 50 53 54 55 57 59 60 61 62 63 65 77 80 87 88 94 96 97 99.

1100 1 2 8 9 12 14 15 17 18 19 20 23 25 26 27 29 30 31 32 34 36 40 42 45 48 49 50 51 52 53 54 56 57 58 59 61 62 67 68 69 70 72 73 80 81 88 90 91 92 93 94 95 96.

1200 19 21 22 23 25 26 27 28 30 32 35 36 37 40 43 49 51 56 58 60 61 62 63 65 70 72 74 75 78 79 81 82 84 86 87 88 89 90 91 94 96 97 98 99.

1300 9 17 47 48 72 74 76 79 80 93.

1416 30 45 49 53 54 63 88 88 94.

1500 1 3 7 9 13 22 87.

1603 57 58 76.

1700 7 57 58 59 62 64 66 74 76 77 84 89 92 95 96 97.

1804 11 13 23 25 26 29 30 33 34 35 37 39 40 41 43 45 55 65 68 86 89.

1905 90 98.

2002 18.

2126 27 28 30 38 41 47 50 61 64 67 68 73 to 76 79 80 83 84 85 87 89 92 to 95 97 99.

2200 to 6 9 10 11 17 to 29 31 to 36 70 85 94.

2312 15 24 27 49 53 60 62 64 68 78 80 85 86 90.

2401 6 8 9 13 15 20 23 25 29 31 32 33.

రెండవ తరగతి

2 6 9 10 12 13 14 21 24 29 31 36 41 43 44 49 51 57 61 62 67 73 79 80 81 86 91 92 93 96 97.

100 1 2 7 9 10 17 20 22 25 26 27 30 36 37 45 59 60 65 66 74 87 89 95 96 99.

200 1 5 11 24 25 27 to 32 36 39 42 51 53 61 62 70 72 74 75 76 78 to 84 86 87 88 90 91 94 95 97.

305 9 12 15 22 28 30 66 67 69 71 77 79 88 91 93 96 99.

400 5 8 14 18 30 34 39 40 41 42 44 49 54 57 58 60 62 68 69 70 71 73 81 82 84 86 91 95 96 99.

504 5 7 9 10 13 15 18 21 22 24 26 32 38 39 49 50 52 53 58 59 60 61 62 63 64 65 67 68 69 71 72 73 75 76 77 86 87 89 93 94 95 96 97 98 99.

600 1 8 5 6 7 11 17 18 25 26 28 29 30 33 37 40 50 51 54 57 60 65 71 84.

711 14 17 19 20 21 22 24 28 30 32 33 34 42 61 72 78 79 80 82 84 91 98 99.

811 12 17 22 23 24 27 30 33 36 43 45 46 72 73 75 96 98.

900 5 6 7 11 28 29 36 41 54 57 63 66 85 87 92 96 98.

1000 1 2 7 9 10 13 17 18 19 20 21 25 27 28 29 34 35 37 51 52 58 64 68 71 82 90.

1103 6 7 13 22 24 28 35 37 44 63 65 71 74 78 82 84.

1212 13 16 18 29 31 33 34 38 41 42 48 50 52 53 57 71 73 83 85 93.

1311 12 18 19 23 24 26 27 29 31 32 34 35 49 51 58 62 70 71 73 78 81 94 95 96.

1403 5 10 11 13 15 20 21 29 31 32 33 46 47 48 50 51 52 55 56 58 60 61 66 67 68 71 72 73 77 84 85 86 89 90 92 95 96.

1510 11 12 16 27 49 65 66 67 68 70 76 79 83.

1601 3 6 28 30 32 37 49 59 75 77 78 79 83 85 87 94.

1748 50 60 61 63 65 72 82 85 86 90 91 93 98.

1805 9 10 14 16 19 21 22 27 28 31 32 36 38 48 49 53 78 79 66 76 82 83 84 85 87 88 90 99.

1908 9 11 16 23 to 27 29 31 32 40 49 53 52 67 71 74 97.

2021 25.

2105 35 36 40 42 43 44 46 48 51 to 55 58 59 62 63 65 66 77 88 91 98.

2208 12 57 61 65 67 69 71 84 88 92 97.

2300 17 21 23 25 26 32 34 43 45 50 51 54 61 69 73 82 84 89 91 94 96 99.

2400 3 4 5 7 14 24 27 30 38.

మూడవ తరగతి

7 8 15 18 25 33 38.

42 45 47 54 74 75 87 88 90 94.

106 12 70 73 82 84 86 88 93 97.

207 10 13 14 15 18 19 20 22 23 26 37 38 46 52 54 56 57 58 60 63 77 99.

303 4 6 7 10 11 13 14 23 25 26 27 29 34 to 37 42 43 44 48 50 52 53 56 58 to 64 74 75 76 78 82 89 90 92 94.

401 4 7 12 13 17 19 23 24 26 27 29 31 43 46 47 48 50 51 59 65 67 85.

503 6 8 11 17 19 23 27 31 33 41 44 57 66 70 79 82 83 85 92.

604 9 10 14 19 to 24 31 32 34 35 36 39 41 43 44 45 47 48 53 55 56 58 59 61 63 64 69 72 74 75 77 86 89 to 92 94 95 97.

700 1 8 5 7 9 29 31 36 41 45 46 48 50 51 57 58 59 60 62 to 66 74 76 77 87 94.

803 9 18 19 20 26 31 32 34 35 37 41 44 47 50 54 55 56 59 60 63 67 70 71 74 77 78 79 81 84 86 87 89 90 92 94 95 97 99.

901 2 4 8 9 10 13 14 18 19 21 23 25 32 to 35 42 44 to 48 51 52 55 56 61 62 64 65 67 77 78 82 83 86 88 89 90 91 93 94 95 97 99.

1003 5 8 14 15 26 38 39 40 46 66 67 70 72 83 91.

1104 10 39 47 60 64 76 99.

1207 10 11 14 44 46 76 77 92 95.

1301 3 10 13 15 20 21 22 30 33 36 45 46 50 77 86 87 90 97 98 99.

1401 4 6 7 8 9 17 19 22 23 24 25 26 27 28 44 62 64 70 74 75 78 79 91 92 93 95.

1504 8 14 15 23 24 25 27 29 31 35 36 39 40 41 42 45 46 50 51 52 55 56 57 60 61 62 63 64 69 71 72 73 74 75 78 81 82 84 85 86 89 90 91 92 93 97 99.

1604 5 7 8 9 12 15 16 17 18 24 25 26 27 33 36 38 39 40 43 45 46 48 50 52 54 55 60 61 62 80 81 82 84 86 88 89 90 91 92 93 95 96 97 98 99.

1801 2 3 4 5 6 8 9 10 11 13 14 17 19 20 28 34 35 36 37 38 40 42 43 44 45 47 49 51 52 53 54 55 56 80 87 88 99.

1900 1 2 3 17 20 24 43 47 51 56 57 69 70 71 73 74 75 77 78 92 93 94 96.

1900 4 6 7 10 12 13 14 15 17 18 19 20 21 22 30 33 34 37 39 41 42 46 58 60 63 70 72 73 77 78 82 85 88 89 91 92 93.

2000 4 6 7 8 9 10 11 12 13 14 16 19 22 24 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 47 49 51 53 54 55 57 58 59 60 63 67 71 73 74 75 76 77 78 79 80 82 83 84 85 86 89 90 93 94 95 97 98 99.

2100 1 2 3 4 7 8 9 10 11 12 13 14 15 16 17 18 19 21 22 23 24 25 32 60 69 70 71 82 86 96.

2237 38 44 46 47 50 51 53 55 58 59 62 64 66 68 72 73 74 75 76 77 78 79 80 81 86 87 90 91 95 98 99.

2301 2 4 13 16 18 19 20 22 28 29 30 31 33 36 37 38 39 40 41 44 46 47 52 55 59 71 72 79 81 83 87 88 92.

2417 18 19 21 35 36 37.

తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసుకుభవననిర్మాణం

కాకినాడ, అక్టోబరు 15: తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసు కార్యవర్గం శ్రీ ఆర్. రామలింగరాజు (ఎం. ఎల్. సి.) అధ్యక్షతను సమావేశమై శ్రీ రావు అచ్చయ్యారావు మృతికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు. కాంగ్రెసు భవనానికి త్వరలో 60 వేలు వసూలుచేసి నిర్మాణం పూర్తిచేయాలనికూడా నిశ్చయించింది. సంస్థ నిర్మాణ సమస్యలపై జరిగిన చర్చల్లో శ్రీయుతులు గొల్లకోట నరసింహమూర్తి (ఎం. ఎల్. సి.) తిల్లా ప్రగడ రామచంద్రరావు ప్రభృతులు పాల్గొన్నారు. (స్వ. వి.)

2 సంవత్సరాల శిక్ష జీవితఖైదుగా మార్పు

హత్యానేరంలో అప్పీలుపై హైకోర్టుతీర్పు

(ఆంధ్రపత్రికి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 15: ప్రభుత్వ అప్పీలుపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తులు శ్రీ పి. జగన్మోహనరెడ్డి, న్యా॥ మునికన్నయ్య ఒక హత్యానేరంలో ముద్దాయికి శ్రీ కొకుళిము సెమన్నపజ్జి విధించిన రెండేళ్ల కఠినశిక్షను యావజ్జీవ ఖయిదుగా మార్చారు. లక్ష్మయ్య, ఆదినారాయణ అనే మరో ఇద్దరికి విధించిన రెండేళ్ల కఠినశిక్షను న్యాయమూర్తులు భాయంచేశారు.

పొలంలో పశువులను మేపుకునే సందర్భమున తగాదా వచ్చి 1958 మే 10 తేదీన తన కనిష్ఠసోదరుడు పూర్ణయ్యను మరో ఇద్దరితో కలిసి హత్యచేసినట్లు పొన్నాడరామలింగంపై ప్రాసిక్యూషన్‌వారు నేరారోపణచేశారు. నేరస్థునికి, నృతునికి చాలాకాలంగా శత్రుత్వము వున్నట్లుకూడా నేరారోపకులు తెలియజేశారు.

శ్రీ కొకుళిము సెమన్నపజ్జి నేరస్థులను హత్యాభియోగముమీద విముక్తి చేసి తీవ్రంగా గాయపరచిన నేరంక్రింద 326 కక్ష క్రింద ముద్దాయిలుముగ్గురికి రెండేళ్ల సంవత్సరాలు కఠినశిక్ష విధించారు.

దానిపై ప్రభుత్వము అప్పీలుచేయగా న్యాయమూర్తులు అప్పీలును అనుమతించి శిక్షలను మారుస్తూ తీర్పు ఇచ్చారు.

న్యాయమూర్తులు 326 కక్ష క్రింద రాములుకు విధించిన శిక్షను రద్దుచేసి హత్యానేరానికి యావజ్జీవకారాగార వాసము విధించారు.

మట్టిదిబ్బకూలి 5 గురుపిల్లల మృతి

ముగ్గురికి గాయాలు

ఆగ్రా, అక్టోబరు 14: గత సాయంత్రము త్రవ్వుతున్న మట్టిదిబ్బకూలి 5 మంది పిల్లలు మరణించారు. ముగ్గురు గాయపడ్డారు.

కలెక్టరు కార్యాలయానికి ఎదురుగా ఉన్న మట్టిదిబ్బను ఇంటిఅవసరానికి 12 మంది పిల్లలు (బాలబాలికలు) త్రవ్వుతుండగా గుల్లగా ఉన్నందున దిబ్బ కూలినది. 5 మంది మట్టిక్రింది పడిపోయారు.

పోలీసులు, అగ్నిమాపక దళమువారు వెంటనేపోయి మట్టి తీసేసరికి 5 మంది మరణించారు. గాయపడిన ముగ్గురిని ఆస్పత్రిలో చేర్చారు. వారు కోలుకుంటున్నారని తెలుస్తున్నది.

బెల్జియన్ కాంగోకు సమితి సభ్యత్వం

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 12: పాత బెల్జియన్ కాంగో కేంద్రప్రభుత్వ ప్రతినిధులకు సర్వసభ్య సమావేశంలో ప్రాతినిధ్యం ఇవ్వాలని, అర్హతానర్హతల నిర్ణయసంఘం నివేదికపై సమావేశం నిర్ణయాన్ని కొంతకాలంవరకు ఆపుచేయాలని ఒక ముసాయిదా తీర్మానాన్ని ఘనా, గినీ, మొరాకో రాజ్యాలు సమష్టిగా సమితిలో చేరు ప్రవేశపెట్టాయి ఈ తీర్మానాన్ని ఎప్పుడు చర్చిస్తారో వెంటనే తెలియరాలేదు.

ఇంజనీర్లకు రాష్ట్రశాసన సభలలో ప్రాతినిధ్యావసరం

డా. కె. ఎల్. రావు సూచన

హైదరాబాద్, అక్టోబర్ 15: ఇంజనీర్లకు శాసనసభలో ప్రాతినిధ్యము కల్పించి వారి అనుభవాన్ని జాతినిర్మాణ కార్యక్రమాల చర్చలలో వినియోగించుకోవాలని కేంద్ర జల విద్యుత్ మండలి సభ్యుడు, ఇంజనీర్ల సంస్థ అధ్యక్షుడు డాక్టరు కె. యల్. రావు సూచించారు.

విశాల హైదరాబాద్‌కు ప్రథమ మేయరుగా ఎన్నికైన శ్రీ వేదప్రకాశ్ గుప్తాజీ గౌరవార్థము ఇంజనీర్ల సంస్థ, ఆంధ్రప్రదేశ్ శాఖవారు నిన్న సభ ఏర్పాటుచేశారు. శ్రీ దుసాజీ ఆంధ్రప్రదేశ్ ఇంజనీర్ల సంస్థ సభ్యులు.

డాక్టరురావు మాట్లాడుతూ దేశములో ఇంజనీర్లకు పరిగణన తక్కువగా వుందని అన్నారు. ఇంజనీర్లకు శాసన సభలో ప్రాతినిధ్యముఇస్తే అనేక సమస్యల పరిష్కారానికి తోడ్పడగలరని చెప్పారు.

ఈ సందర్భములో కృష్ణాగోదావరి నదీ జిల్లాల పంపిణీగూర్చి ప్రస్తావించి ఆంధ్రప్రదేశ్‌కు ఈరెండు నదులలో ఎక్కువ ప్రమేయంవుందని రాష్ట్ర ప్రజల అభివృద్ధి ఈరెండునగులమీదనే ఆధారపడివుందనీ అన్నారు. ప్రధానమైన ఇల్లాంటి సమస్యలు వచ్చినప్పుడు శాసనసభల్లో ఇంజనీర్లువుంటే సరియైన మార్గము చూపించగలరని చెప్పారు.

సరుకు రవాణాకు మరో ఆధునిక నౌక

జపాన్‌లో నిర్మాణం పూర్తి కోచ్‌రేవులో జలప్రవేశం

బొంబాయి, అక్టోబరు 13: సింధియా నావిగేషన్ సర్వీసుకోసంజపాన్‌లో తయారవుతున్న జలక్రీడి అనే 10200 టన్నుల ఆధునిక సరుకు రవాణా నౌక జకోచ్ రేవులో నేడు జలప్రవేశం చేసింది. ఈ విధమైన నౌక ఒకటి లోగడ తయారుచేయబడ్డది. ఇది రెండవది.

30 లక్షలడాలర్ల (రు 125 లక్షల) వ్యయంతో నిర్మించబడిన ఈ నౌకను వచ్చే మార్చిలో సింధియా సంస్థకు అప్పగించటం జరుగుతుంది.

అన్నవరం దేవస్థానం

రామాలయ పునర్నిర్మాణానికి విరాళం

అన్నవరం, అక్టోబరు 14: ధర్మాదాయ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి ఈనెల ఎనిమిదవ తేదీన శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆరోజు సాయంకాలం కొండకు దిగువను ఆలయ ప్రాంగణంలో ధర్మాదాయాల కమిషనర్ శ్రీ పెడి లక్ష్మయ్య అధ్యక్షతను జరిగిన పెద్ద సభలో ఈ దేవస్థానం వంశపారంపర్యపు ట్రస్టీ శ్రీ శ్రీ రాజా ఇ. వి. గోపాలరావు బహదూర్ లక్ష రూపాయల చెక్కును సమర్పించి చెక్కిన రజతస్టాళీలో వుంచి భద్రాలయ రామాలయపునర్నిర్మాణానికిగాను మంత్రి శ్రీ చంద్రమౌళికి బహూకరించారు.

ఈ సభలోనే మరికొన్ని విరాళాలు కూడా వసూలైనాయి. తూర్పుగోదావరిజిల్లాలోని ధర్మాదాయాల అసిస్టెంటు కమిషనర్ శ్రీ కె. రామకృష్ణప్ప 116 రూ. చెక్కును సమర్పించారు.

ఈ సభలో మంత్రి శ్రీ చంద్రమౌళి, కమిషనర్ శ్రీ లక్ష్మయ్య, శ్రీ పిడపర్తి కృష్ణమూర్తిశాస్త్రి (రాజమండ్రి అగమం పండితులు) శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి, (ఆకాశవాణి విజయవాడ) భద్రాచల ఆలయం ప్రసిద్ధి ప్రాధాన్యం పునర్నిర్మాణాపేక్షతను వివరించారు. అన్నవరం దేవస్థానం అధిపతుల దాతృత్వాన్ని ప్రశంసించారు.

ఆలయ ఘనాపాటీల వేదపఠనంతో ఆరంభమైన ఈ ఉత్సవం దేవస్థానం ప్రాచ్య పారశాలప్రధానోపాధ్యాయులు శ్రీ బి. గౌరీనాథం వందన సమర్పణతో ముగిసింది. అన్నవరం ఆలయంమేనేజరు శ్రీ ఆర్. సి. వెంకటరావు, అసిస్టెంటు మేనేజరు శ్రీ కె. సత్యనారాయణరావు సహాయంతో శ్రీ కె. రామకృష్ణప్ప (అసిస్టెంటు కమిషనర్) ఈ ఉత్సవానికి తగిన ఏర్పాట్లు చేశారు.

దక్షిణరొడీషియాలో ఆఫ్రికన్లపై ఆంక్షలు

యుద్ధపరిస్థితినిసృష్టిస్తున్నారని జాతీయ నాయకుని విమర్శ

సాలిస్ బరీ, అక్టోబర్ 15: దక్షిణ రొడీషియాలో ఆఫ్రికన్లు నివసించే ప్రాంతాలలోనూ, పల్లెటి పట్టులలోనూ, ఎక్కడా బహిరంగ సభలు జరగరాదని గవర్నరు సర్ హంఫ్రీ గిబ్స్ గతరాత్రి ఒక నిషేధపు టుత్తరువు జారీచేశారు.

ఈ నిషేధం ఇవ్వాళిటినుంచీ నెల రోజులు అమలులో వుంటుంది.

రాజధానిలో ఇటువంటి నిషేధం గత జూలైనుంచీ అమలులో వుంది. ఆఫ్రికన్లను చెదురులో పెట్టటానికి ఇవ్వాళ సాలిస్ బరీ, బులవాయో, గ్వెలోలలో ఆఫ్రికన్లు నివసించే ప్రాంతాలలోకి లారీల కొలదీ సైనికులను తుపాకులతో పంపారు. చెదిరింపులు, దౌర్జన్యాలనుంచి ప్రజలను కాపాడటానికి ఇట్లాచేసినట్లు తెలిపే కరపత్రాలను ఆ ప్రాంతాలలో విమానాల ద్వారా చెదజల్లారు.

ఒకవోట సైనికం లారీలు రావటాన్ని చూడటానికి చేరిన ఆఫ్రికన్లనుంపులోని భారతీయ మహిళఒకామె, 'వాళ్లకు పోరాటానికి కావలసిన సరంజామా అంతావుంది. మాకు వున్నవి రాళ్ళుమాత్రమే' అన్నది. ఇటువంటి ఛలోక్తులు అడపాతడపా జనబడుతున్నా మొత్తం మీద ప్రతిచోటా వాతావరణం ఉద్రిక్తమైవుంది.

ఆఫ్రికా జాతీయ ప్రజాస్వామ్య పక్ష ప్రధానకార్యదర్శి శ్రీ కోకోస్ ఎక్కడికాలా సైనికులు రావటానికి కొంచెం ముందు పత్రికావిలేఖరులతో "ఇది యుద్ధ పరిస్థితిని ఏర్పరచటమే, సన్నాహం. ఆఫ్రికన్లను రెచ్చగొట్టేందుకే ఈపని చేస్తున్నారనీ, ఇందువల్ల దారుణపరిణామాలు వుంటాయనీ కూడా అయన అన్నారు.

దక్షిణ రొడీషియా ప్రధాని సర్ ఎడ్గార్ వైట్‌హెడ్ క్రిందటి రాత్రి ఆఫ్రికన్లు నివసించేప్రాంతాలలోరౌడీలు గూఢచారులూ, ఆ గతాయి మూకోసేపండా చేయటానికి కొత్త శాసనం తీసుకు రాబోతున్నట్లు ప్రకటించారు.

ఉత్తమవ్యవసాయ పనిముట్ల ఉత్పత్తి

పెంపొందించేందుకు కేంద్రసంస్థ చర్యలు

ఖరగ్ పూర్, అక్టోబరు 18: గిట్టుబాటు ధరకు ఉత్తమ వ్యవసాయ ఉపకరణాల ఉత్పత్తిని పంపిణీ పెంపొందించేందుకు తీసుకొనవలసిన చర్యలను గురించి ఉత్పత్తిపంపిణీ, వ్యవహారాల సమావేశం నేడక్కడ చర్చలు జరిపింది.

దేశంలో వివిధప్రాంతాలలోనున్న దాదాపు 600 రకాల వ్యవసాయ ఉపకరణాలు ఇప్పుడు ఉపయోగించబడుతున్నట్లు భారత వ్యవసాయ పరిశోధక సంస్థలూ తాలూకు వ్యవసాయక ఇంజనీరింగ్ విభాగం డైరెక్టర్ ఇ. జి. కె. రావు చెప్పారు. ఉత్పత్తి, పంపిణీ ఉత్తమ వ్యవసాయ ఉపకరణాల వాడకము, ప్రచారాలకు ఉద్దేశించబడిన ఒక పథకంద్వారా: ఒక ప్రాంతంలోని ఉత్తమ ఉపకరణాలనుఇతర ప్రాంతాల్లో ప్రచారంలోకి తేవటానికి కృషిజరుగుచున్నదని ఆయన తెలిపారు.

ఉత్తమ వ్యవసాయ ఉపకరణాల వుత్పత్తిని అభివృద్ధిపరచటంలో పారిశ్రామిక వేత్తలమధ్య పోటీలు ఏర్పాటుచేసి వారిలో ఉత్సాహం కల్పించేందుకు ఎగ్జిబిషన్లు తిరిగిన బహుమతులు బహూకరించటానికి వ్యవసాయ పరిశోధకసంస్థ ఒక పథకాన్ని ప్రారంభిస్తున్నదనీ గూడ శ్

సైనికోద్యోగులకు కొత్తజీతాలు

1960 ఏప్రిల్ నుంచీ అమలు: ప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 14. మామూలు సైనికోద్యోగులకు నూతన వేతన ప్రమాణాన్ని ఆమోదిస్తూ ప్రభుత్వం నేడొక పత్రికాప్రకటన జారీచేసింది. ఉద్యోగ కాలము (సంవత్సరాలు), హోదా, కొత్తవేతనము వగైరాగా ఈ విధంగా ఉన్నాయి 1. రెండవ లెఫ్టినెంట్, నెలకు 400; 2. రెండవ లెఫ్టినెంట్, రు 400; 3. లెఫ్టినెంట్, 450; 4 లెఫ్టినెంట్, 480; 5. లెఫ్టినెంట్, 510; 6. లెఫ్టినెంట్, 540; 7. కెప్టెన్, 710; 8. కెప్టెన్, 750; 9. కెప్టెన్ 90; 10. కెప్టెన్, 830; 11 కెప్టెన్, 870; 12. కెప్టెన్, 910; 13. కెప్టెన్, 950; 14. మేజర్, 1000; 15. మేజర్, 1000; 16. మేజర్, 1050; 17. మేజర్, 1050; 18. మేజర్, 1100; 19. మేజర్, 1100; 20. మేజర్, 1150; 21. మేజర్, 1150; 22. మేజర్, 1200; 23. మేజర్, 1200; 24. మేజర్, 1200.

రెండవ లెఫ్టినెంట్ గాని, లెఫ్టినెంట్ గాని, కెప్టెన్ గాని తొలి కొలువులో హోదాలో వ్యవహరిస్తున్నప్పుడు స్వతిహాగా ఆయనకు వచ్చేజీతం తోపాటు నెలకు రు 50 చొప్పున ఉన్నత హోదా వేతనంగా ఇస్తారు. ఇది అన్ని శాఖలకు, ఉద్యోగాలకు వర్తిస్తుంది

సైనికోద్యోగులు, నౌకాబలోద్యోగులు సైమానిక బలోద్యోగులు ఇతర తరగతుల ఉద్యోగుల వేతన ప్రమాణాలను ప్రస్తుత తరతమ భేదాలు, తదితర అంశాలు ఆధారంగా రూపొందిస్తున్నారు. వాటిని గూడా త్వరలో ప్రకటిస్తారు. ఈ కొత్త వేతనాలు 1960 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చినట్లు పరిగణించ బడుతుంది. సివిల్ అధికారులకు మాదిరి, కరువుభత్యం ప్రత్యేకంగా ఉండదు.

వివాహితులైన ఉద్యోగులు కుటుంబాలను తీసుకొని పోవటానికి అనుమతించని ప్రాంతాల్లో పనిచేస్తున్నప్పుడు నెలకు రు 50/- చొప్పున వియోగభత్యం ఇస్తారు. అలాంటి ప్రాంతాలు ఏమిటో ఎప్పటికప్పుడు ప్రకటిస్తూ ఉంటారు.

ఆంధ్ర గ్రంథాలయ సంఘానికి విరాళం

హెచ్చు మొత్తానికై రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 7:—ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయసంఘం కార్యనిర్వహణసమితి ఈ నెల రెండవతేదీన గండిపేటభవనము (కమ్మహాస్టలు)లో సంఘ అధ్యక్షులు శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షతన సమావేశమైంది. సభ్యులతోపాటు ప్రత్యేక కాళోత్సవంపై శ్రీయుతులు నాగినేని వెంకయ్య (ఎం. ఎల్. ఏ.), పి. రాజగోపాల్ నాయుడు (ఎం.ఎల్.ఎ., ఆర్. యస్. పెమ్మరాజు హైదరాబాదు జిల్లా (గ్రంథాలయ సంఘ కార్యదర్శి) యెన్నిగల్లు వెంకటేశ్వరరావు (కృష్ణాజిల్లా గ్రంథాలయ సంఘ కార్యదర్శి), ఎ. పూర్ణచంద్రరావు, శ్రీ వాల్పాన, గురుజాడ రాఘవశర్మ, యస్. రామానంద్ (గాంధీ స్మారక నిధి ఆంధ్రశాఖ పంచాలకులు), మోమల్లి భాగ్యరావు (వివేకానంద గురుకుల విద్యాపీఠ కులపతి, పటమటలంక) ప్రభృతులు, శ్రీమతి అయ్యదేవర బాలాత్రిపురసుందరమ్మ (ఆంధ్ర గ్రంథాలయట్రస్టు కార్యదర్శిని) కూడా హాజరయినారు.

లోకల్ లైబ్రరీ అధారిటీలకు ఆయా జిల్లా సంఘాలవారు పంపిన జాబితాల నుంచి దిగువసభ్యులను ఎన్నిక చేసేరు. శ్రీకాకుళము జిల్లా: శ్రీ వి. పార్వతీశం, శ్రీ వి. హారాయణరావు, వరంగల్లుజిల్లా, శ్రీ కాళోజీరామేశ్వరరావు, మంచెన సోమదేవ, కరీంనగర్ జిల్లా శ్రీ బి. వెంకట్రామారావు, శ్రీ బి. సీతారాంనాయుడు, కృష్ణాజిల్లా: శ్రీ కాగులపల్లి సీతారామయ్య, యెనిగళ్ల వెంకటేశ్వరరావు, తూర్పుగోదావరిజిల్లా: శ్రీ వాడేవు బాబిరాజు, మహీధర జగన్మోహనరావు. అక్టోబరు నెలాఖరులోపల జాబితాలు వేరొక జిల్లాల లోకల్ లైబ్రరీ అధారిటీ సభ్యులను సంఘమే నామినేటు చేయాలని తీర్మానించారు.

ప్రభుత్వం ఇచ్చిన రు 2000 ఆంధ్రప్రదేశ్‌లోని 21 జిల్లాలలో విస్తృతమైన గ్రంథాలయోద్యమ ప్రచారానికి, నిర్వహణకు చాలదని, గత 50 సంవత్సరాలనుంచి నిర్వహిస్తూవున్న ఈసంస్థకు కనీసం రు 25,000 లైనా ఇవ్వడం అవసరమని ప్రభుత్వానికి విన్నవించారు.

ట్రస్టు కార్యవర్గం

ఆంధ్ర గ్రంథాలయ ట్రస్టు కార్యనిర్వాహకసంఘ సభ్యులు పటమటలంకలోని శ్రీ సర్వోత్తమభవనంలో అధ్యక్షులు శ్రీ నాగినేని వెంకయ్య అధ్యక్షతను సమావేశమై ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘాధ్యక్షులు శ్రీ కోదాటి నారాయణరావును ఉపాధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

ఈ సమావేశంలో అధ్యక్షులు, ఉపాధ్యక్షులతోపాటు పాలక సభ్యులు శ్రీ కొమ్మా సీతారామయ్య, కార్యదర్శులు శ్రీమతులు అయ్యదేవర బాలాత్రిపురసుందరమ్మ, పాతూరి చంద్రమౌలక రాజేశ్వరమ్మ ధర్మకర్తలలో శ్రీయుతులు అల్లీ వెంకటసుబ్బారెడ్డి, కొకగడ్డ రత్నభావనారాయణ శ్రేష్ఠి, పి. రామచంద్రలనాయుడు, పాతూరి నాగభూషణం, వనిగళ్ళ వెంకటేశ్వరరావు, పూర్ణచంద్రరావు యీ సమావేశంలో అరికపూడి పాల్గొన్నారు.

ఉత్తరాది విశ్వవిద్యాలయాల కన్నా దక్షిణాదివే మెరుగు

వర్గం తత్వం, శాఖావిభేదాలు ఇక్కడ అంతగా లేవని శ్రీ వి. వి. గిరి అభిప్రాయం

తిరుచ్చూరు, అక్టోబరు 15. "దక్షిణ భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు వర్గతత్వం, శాఖా విభేదాలనుండి చాలా వరకు వైదొలగినవని స్వానుభవంద్వారా తెలుసుకున్నాను," అని కేరళ గవర్నరు శ్రీ వి. వి గిరి నేడిక్కడ అన్నారు

తాను ఎరుపు విశ్వ విద్యాలయాలకు అధ్యక్షుడు (ఛాన్సలర్) గాను, ఉత్తర ప్రదేశ్‌లోని రెండు విశ్వ విద్యాలయాలకు ప్రధానాధికారిగాను (ఫీఫ్ రెక్టర్) పనిచేస్తున్నానని అంటూ, ఆయన "ఈ విశ్వ విద్యాలయాల్లో రాజకీయ- విద్యావేత్తలు, విద్యా- రాజకీయ వేత్తలు ఉన్నారు. ఈ రాజకీయ వాతావరణ సంరంభం విద్యార్థుల కార్యక్రమాల్లోకూడా విస్పష్టంగా కనిపించింది" అని ఆయన అన్నారు.

"దక్షిణ భారత దేశంలోని విశ్వ విద్యాలయాలలో ఈ వర్గతత్వం, చీలికలు ఎక్కువగా విముక్తి చెందాయని స్వానుభవం వల్ల తెలుసుకున్నాను." అని శ్రీ గిరి తెలియజేశారు.

రాజకీయాల్లో విద్యార్థులు శాస్త్రీయ, నిర్మాణాత్మకదృష్టి సలవరుచుకోవాలని, కాని, వాటిలో విద్యాభ్యాస కాలంలోనే ప్రవేశించరాదని ఆయన విద్యార్థులకు సలహాఇచ్చారు.

ఇక్కడికి దగ్గరలో ఉన్న కూర్ కంచేరీలో గాంధీ స్మారకనిధి ఆధ్వర్యాన ఏర్పాటైన యువకుల- విద్యార్థుల ప్రణాళికకు శ్రీ గిరి ప్రారంభోత్సవము చేశారు.

విద్యార్థుల, ఉపాధ్యాయులమధ్య ఉండాల్సిన సంబంధాల విషయంగురించి ప్రస్తావిస్తూ "విద్యార్థుల, ఉపాధ్యాయుల సమష్టి పవిత్రతిపాదనమే విద్య" అని ఆయన ఉద్ఘాటించారు.

అతిముఖ్యమైన సమస్యల్లో ఈతీరం వారిలో కలుగుతూన్న అలజడిఒకటిఅని, మనవిద్యార్థులు చదువులగురించి ఎక్కువగా క్రమించడంలేదని అన్నారు.

"ఇందుకు చాలా కారణాలు ఉన్నాయి. ఆర్థిక ఇబ్బందులు, భవిష్యత్తులో మంచి అవకాశాలు లేకపోవటం, మరికొందరి దృష్టిలో ప్రజాస్వామ్యం-ఇందులో కొన్ని కారణాలు. కేరళీయ స్త్రీలు తమ విద్యావిషయంలో గర్వపడవచ్చు. కాస్త్రీ, అక్కడి విద్యావంతులైన నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించటం ఒక పెద్ద సమస్య," అని ఆయన అన్నారు.

గాంధీ స్మారక నిధి కార్యదర్శి విద్యార్థుల ప్రణాళిక లక్ష్యాలను వివరించారు. రాష్ట్రంలోని 400 కళాశాలలోని ఉపాధ్యాయులు, ఇతర ప్రముఖ విద్యావేత్తలు రెండురోజులు జరిగిన సదస్సులో పాల్గొన్నారు.

శుక్రుని మీదికి రాకెట్ యానం

రష్యా కార్యక్రమం గురించి అమెరికన్ల వూహాగానం

న్యూయార్క్, అక్టోబరు 13: రష్యా మనిషిని అంతరిక్షంలోకి పంపేప్రయత్నాన్ని ప్రస్తుతానికి విరమించిందనీ, అందుకుబదులు శుక్రుని మీదికి ఒక రాకెట్‌ను పంపించవచ్చుననీ అమెరికా శాస్త్రజ్ఞులు వూహాగానం చేస్తున్నారు.

ఈ నెల 15వ తేదీన భూమి, శుక్రుడూ ఇటువంటి ప్రయత్నానికి అత్యంత అనుకూలమైన స్థానాలలో వుంటారనీ కనుక రష్యన్లు ఆరోజున ఆపని చేయవచ్చునని వారన్నారు. శుక్రునిమీదికి రాకెట్ వెళ్ళటానికి 7 నెలలు పడుతుందిట.

గగోల స్థితిగతులలో 16వ తేదీన వుండేటటువంటి అనుకూలపరిస్థితి మళ్లీ రెండేండ్ల వరకూ రాదట.

మెక్కలి పంచాయతీ సమితి అధ్యక్షుడు

శ్రీకాకుళం, అక్టోబరు 10. జిల్లా కలక్టరు అంతరంగికోద్యోగి శ్రీ చంద్రపతిరావు అధ్యక్షతను మెక్కలి పంచాయితీ సమితి ఎన్నిక ఈనెల 8 తేదీని మెక్కలిలో జరిగింది. 40 మంది సభ్యులలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రొఖ్కం రామమూర్తి దొర (మాజీ సభాపతి ఆర్. యల్. యన్. దొర పోదరుడు) 4 ఓట్ల మెజారిటీతో ఎన్నికైనారు. శ్రీరామమూర్తి దొరకు 22 ఓట్లు అతని ప్రత్యర్థి శ్రీ పనపల రామమూర్తికి 18 ఓట్లు వచ్చాయి. పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు, శాసనసభ్యులు శ్రీ ఆర్. యల్. యన్. దొర రామమూర్తి దొర తిరుపునమా, జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ చెండ కూర్మన్న శ్రీ పనపల రామమూర్తి తరపున పని చేశారని తెలుస్తున్నది. (స్వ. వి.)

దక్షిణాది భాషల్లో ప్రథమ నవలలు

సాహిత్య అకాడమీ సదస్సులో విమర్శ

మద్రాసు, అక్టోబరు 14. నిన్న సాయంత్రం సాహిత్య అకాడమీ ఏర్పాటుచేసిన సాహిత్యగోష్ఠిలో పక్కలందరు భారతదేశంలోని వివిధ ప్రాంతీయ భాషలమధ్య సన్నిహిత సంబంధం ఉండటం అవసరమని చెప్పారు. గోష్ఠికి హిందూపత్రిక సహాయ సంపాదకుడు శ్రీ ఎస్. ఎ. గోవిందరాజన్ అధ్యక్షతవహించారు.

ఈ గోష్ఠిలో తెలుగు, తమిళము, కన్నడము, మళయాళ భాషలలోని మొదటి మూడు నవలలగూర్చి విమర్శ జరిగింది.

డాక్టర్ కె. ఎం. జార్జి స్వాగతం చెప్పి గోష్ఠి ఏర్పాటు లక్ష్యములను వివరించారు.

శ్రీ పాలగుమ్మి పద్మరాజు తెలుగులో ప్రఖ్యాతినవలలుగా పేరుపొందిన వీరేశలింగరిగారు రచించిన 'రాజశేఖర చరిత్రము,' లక్ష్మీనరసింహం పంతులు వ్రాసిన 'రామచంద్ర విజయము' శ్రీ లక్ష్మీనారాయణ పంతులుగారు రచించిన 'మాలపిల్ల'ల భాణి, కథాకథన తీరును వివరించారు.

శ్రీ కా. నా. సుబ్రహ్మణ్యం, కె. ఎస్. ఎళుతిచన్, ఎం. ఎస్. అనంతరావు వరసగా తమిళము, మళియాళము, కన్నడములోని నవలలుగూర్చి మాట్లాడారు.

శ్రీ గోవిందరాజన్ మాట్లాడుతూ, దక్షిణాది భాషలలో వెలువడిన ప్రథమ నవలల్లో ఎత్తుగడ, పాత్రలచిత్రణలో సామ్యముకనిపిస్తుందని అన్నారు. ఈ నవలల్లో ఆనాటి పరిస్థితులను చిత్రించి మేలుచేసినందుకు రచయితలకు మనమెంతో ఋణపడివున్నామన్నారు.

ఉద్యోగులూ ఉద్యోగాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 12. ప్రస్తుతమున్యాయమూర్తిగా వుంటున్న ద్వితీయశ్రేణి సెమన్సుజడ్జి శ్రీ పరుపుద్దీన్ అహమ్మద్‌ను హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమించవలసిన శ్రీ యన్. అనంత నారాయణ అయ్యర్ స్థానానికి 1959 అక్టోబరు 21 నుండి ప్రథమశ్రేణి సెమన్సుజడ్జిగా ప్రమోటు చేశారు.

అదనపు న్యాయమూర్తిగా నియమించబడిన శ్రీ కె. వి. యల్. నరసింహం సానికి 1959 డిసెంబరు 9 నుండి శ్రీ ఎస్. ఓబులరెడ్డిని ప్రథమశ్రేణి సెమన్సుజడ్జిగా ప్రమోటు చేశారు.

శ్రీ మహమ్మద్ బద్రుద్దీన్ సిద్దికీ, శ్రీ సి. వి. అవధానులను విరుసగా గుంటూరు, అనంతపురం సెమన్సు డివిజన్‌లలో అసిస్టెంటు సెమన్సు జడ్జీలుగా నియమించారు.

వ్యవసాయ (విస్తరణ) డిప్యూటీ డైరెక్టరు శ్రీ మహమ్మద్ ఖాశీం అదే పని వ్యవసాయశాఖ డైరెక్టరు కార్యాలయంలో జాయంటు డైరెక్టరుగా నియమించారు.

పోలీసు ఇన్‌స్పెక్టరు జనరలు కార్యాలయం మాజీ అకౌంటెంటు శ్రీ రాయ్ లక్ష్మీధర ప్రతాప్‌ను 1960 సెప్టెంబరు 8వ తేదీనుండి ఉద్యోగమునుండి బర్తరఫుచేశారు.

శ్రీకాళహస్తి శతవార్షిక జయంతి

గుర్తింపులో జోహార్లు

అనంతపురం, అక్టోబరు 14:— అనంతపురంజిల్లా గుత్తిని నివాసంగా చేసుకొని ప్రజాసేవచేసిన శ్రీ॥ శ్రీ॥ కేశవపిళ్లై శతవార్షిక జయంతి గుత్తిలో జరిగింది. కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీ పి. యస్. గౌడు సభకు అధ్యక్షతవహించారు. పిళ్లైగారి బహుముఖ ప్రజాసేవను ముఖ్యముగా స్థానికసంస్థల పాలన, మద్యనిషేధం హరిజనోద్ధరణ విషయమై వారి అపారకృషిని ప్రస్తుతిస్తూ శ్రీయుతులు యం. సేతూరావు క్రిష్ణమూర్తిరావు మొదలగు పెద్దలు మాట్లాడారు. పిళ్లై స్మారకచిహ్నానికి కొందరు పూనుకొని యుండుటను హర్షించుచు అభిమానులు విరివిగా విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. (స్వ. వి.)

ఖమ్మంలో నర్సింగ్ హోమ్

ఖమ్మం, అక్టోబరు 14: ఇక్కడి జిహీర్ దుర్గం, వాటర్ టాంకు రోడ్డులో స్థానిక ప్రముఖ డాక్టర్ శ్రీ యలమంచిలి రాధాకృష్ణమూర్తి, మెన్న నూతనంగా ఒక 'నర్సింగ్ హోం'ను ప్రారంభించారు. ఈప్రారంభోత్సవానికి పట్టణంలోనిఅధికార అధికార ప్రముఖులంతా హాజరై శ్రీ రాధాకృష్ణమూర్తి కృషిని అభినందించారు. (స్వ. వి.)

వైద్యసౌకర్యాల అభివృద్ధి

అభివృద్ధిపన్ను వసూలుకు ఆంధ్రప్రభుత్వ సుముఖత

న్యూఢిల్లీ, అక్టోబరు 13: ప్రస్తుతము దేశంలో ఉన్న వైద్య సదుపాయాలను విస్తృతంచేయడానికి ఆరోగ్యపన్ను వసూలుచేసేందుకు కొన్ని రాష్ట్రప్రభుత్వాలు వ్యతిరేకించినవి.

ఆదాయాలు తక్కువగా ఉన్నందున గ్రామీణాస్పత్రులు ప్రారంభించటం, ఉన్నవాటిని అభివృద్ధిపరచటం కొన్ని రాష్ట్రాలకు కష్టంగావున్నది. రాష్ట్రాల ఆదాయాన్ని పెంచేందుకు ఆస్తిపన్ను లాటరీ, ప్రత్యేక తపాలాబిళ్ళలు ప్రవేశపెట్టటము, కొద్దిగా ఆరోగ్య పన్ను విధించాలని కేంద్ర ఆరోగ్యమండలి సూచించింది కొని మొదటి రెండు సూచనలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ అంగీకరించలేదు.

అస్సాం, పశ్చిమబెంగాల్, బీహార్, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాలు ఆరోగ్యపుపన్ను విధించేందుకు ఇది తిగివసమయము కాదని ఈ మూడవ సూచనను కూడా అంగీకరించలేదు. ఆరోగ్యపు పన్నువసూలుకు ఆంధ్రప్రదేశ్, మైసూరు ప్రభుత్వాలు అంగీకరించినవి. అందుకుగాను ముసాయిదా బిల్లును తయారుచేశామని మైసూరు ప్రభుత్వం కేంద్రానికి తెల్పింది.

మద్రాసు, ఒరిస్సా, కేరళ, పంజాబ్, జమ్మూ-కాశ్మీరు ప్రభుత్వాలు ఎలాంటి అభిప్రాయాన్ని తెల్పలేదు.

పారిస్, అక్టోబర్ 10: బాన్‌లో జరిగిన ఫ్రాన్సు-జర్మన్ దేశాల సంప్రతింపుల ఫలితంగా 6 యూరోప్ దేశాల కిష్ట రాష్ట్ర సమావేశం డిసెంబర్ మధ్యలో పారిస్‌లో జరిగే అవకాశమున్నదని నేడిక్కడ భావించారు.

'బ్రిటన్ సహాయపడకపోతే రష్యా సహాయం కోరతాం'

దక్షిణ రొడీషియా బెదరింపు

సాలిస్‌బరీ (దక్షిణ రొడీషియా), అక్టోబర్ 16: ప్రభుత్వాధికారాన్ని ఆఫ్రికనులే హస్తగతం చేసుకునేందుకు తన వార్టీకు బ్రిటను సహాయం చెయ్యకపోతే, తాము ఇక ఎవరిసహాయాన్నైనా-రష్యా సహాయం అయినా సరే అర్థిస్తామని నేషనల్ డెమాక్రటిక్ పార్టీ ప్రతినిధి ఒకరు నేడిక్కడ హెచ్చరించారు. తమ లక్ష్యం సెరవేరే పర్యంతం తమ పార్టీ పరిగెడుతూనే ఉంటుందని ఆయన అన్నారు.

ఆఫ్రికాలోని సాలిస్‌బరీ, బులవాయో, గ్వెలోలలో నియమించబడిన ఆఫ్రికా సైన్యాలు ఆఫ్రికనులను భయపెట్టడానికి, బెదిరించడానికి ఏర్పడ్డాయన్నారు.

ఇది ఇలా వుండగా, బ్రిటిషు కామన్వెల్త్‌లోవుంటూ, దక్షిణరొడీషియాకు స్వతంత్ర మివ్వాలని ప్రతిపక్షమైన డొమీనియన్ పార్టీ నేడొక తీర్మానం చేసింది.

తిరుపతిలో పురమందిరం

దేవస్థానం నిర్మాణానికి పురపాలకుల సమ్మతి

తిరుపతి, అక్టోబరు 15: తిరుపతిలో పురమందిర నిర్మాణానికిగాను గాలిబజారులోవున్న సుమారు 82 సెంట్ల కాళీ స్థలాన్ని తిరుపతి దేవస్థానంవారికి ఆపురమందిరంలో పురపాలక సంఘం ఉత్సవాలు ఉచితంగా జరుపుకొనడానికిఇస్తే సరగుతో స్వాధీనపరచాలని ఈ నెల 12వ తేదీన శ్రీ పి. మునిరెడ్డి అధ్యక్షతను సమావేశమైన తిరుపతి పురపాలక సంఘంవారు తీర్మానించారు.

ప్రస్తుతం పురపాలకసంఘ భవనంలో వున్న గవర్నమెంటు బాలికల ఉన్నత పాఠశాలను భవనంతోసహా నిర్వహణ భాగ్యతను తిరుపతి దేవస్థానంవారికి, ఈ పాఠశాలను మరొక కొత్తభవనంలోకి తరలించేటప్పుడు పాతభవనాన్ని పురపాలకసంఘానికి అప్పగించే సరతుతో స్వాధీనపరచాలనికూడా కోరగలరు. (స్వ. వి.)

రాష్ట్రంలో ప్రాజక్టుల అభివృద్ధి

నాగార్జునసాగర్ మండలి పరిశీలన

హైదరాబాదు, అక్టోబరు 16: వివిధ ప్రాజక్టుల పని ఎంతగా అభివృద్ధి చెందినదీ ముఖ్య మంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షతన సమావేశమై నాగార్జునసాగర్ కంట్రోలుబోర్డు నేడు పరిశీలించింది.

రాష్ట్ర మంత్రులు, అధికారులేగాక, ఇంకా ఈ సమావేశంలో కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘానికి చెందిన డా॥ కె. ఎల్. రావుకూడా హాజరైనారు.

ఈ సమావేశ నిర్ణయాన్ని రేపు ప్రకటిస్తారని ఒక అధికార ప్రతినిధి సమావేశానంతరం విలేఖరులతో చెప్పారు.

ఉత్తర సరిహద్దుప్రాంతాల అభివృద్ధికి రష్యా యంత్రాలు

మాస్కోకు భారతప్రతినిధివర్గం ప్రయాణం

న్యూఢిల్లీ, అక్టోబర్ 15. ఉత్తర సరిహద్దు ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి అవసరమైన ఇంజనీరింగ్ యంత్రసామగ్రిని, ఒకరష్యా రవాణా విమానాన్ని ఖరీదుచేసే విషయమై రష్యా అధికారులతో సంప్రతించేందుకు నేడు భారతప్రతినిధి వర్గం మాస్కోకు బయలుదేరింది. రక్షణ మంత్రిత్వశాఖ సలహాదారు డా॥ కొఠారి ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు. ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని శీఘ్రంగా సరిహద్దు ప్రాంతాలను అభివృద్ధి పరచేందుకు కొద్దివారాల క్రితం ఏర్పాటైన సరిహద్దు అభివృద్ధి సంఘం ఈప్రతినిధివర్గంను పంపుతున్నది. ప్రధాని శ్రీ నెహ్రూ సంఘాధ్యక్షులు. రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ ఉపాధ్యక్షులు.

చాలా ఎత్తైన ఎగిరే హెలికాప్టర్లను రష్యానుండి పొందుటకు ఈ ప్రతినిధి వర్గం ప్రయత్నించవచ్చు. 10 దినాలో ప్రతినిధివర్గం తిరిగి వస్తుందని భావించారు.

డేరాడూన్, అక్టోబరు 15: కాంచే చుటూ కల ప్రాంతాలలోను, అంక్ష్వర్ చమురుగని ప్రాంతాల చుట్టుపట్టలోను, అహమ్మదాబాద్, కచ్‌మండలాల మధ్యను చమురుకై అన్వేషణను తీవ్రతరం చేసేందుకు చమురు, ఖనిజవాయువు సంఘం నేడిక్కడ నిర్ణయించింది.

కేంద్ర గనుల, చమురు శాఖామంత్రి శ్రీ కె. డి. మాలవీయ అధ్యక్షతను ఈ సంఘం సమావేశమైంది. తృతీయ ప్రణాళిక కాలంలోతానికై చమురుకై విదేశీ ద్రవ్యం వినియోగాన్ని వీలైనంత తగ్గించడం గురించి వీరు చర్చించారు.

ఎగుమతుల అభివృద్ధి

వణిక్సంఘములకు రైల్వేమంత్రి విజ్ఞప్తి

మద్రాసు, అక్టోబరు 15: రైల్వేవారు ఇచ్చే సౌకర్యాలను, మినహాయింపులను పూర్తిగా వినియోగించుకొని ఎగుమతి వ్యాపారాభివృద్ధికి తోడ్పడవలసిందిగా రైల్వేల మంత్రి శ్రీ జగ్ జీవన్ రాం వాణిజ్యమండలులకు విజ్ఞప్తిచేశారు.

నిన్న సాయంత్రం సెయింట్ మెరీస్ హాల్లో హిందూస్తాన్ వాణిజ్యమండలి అర్ధసంవత్సర సమావేశంలో మాట్లాడుతూ మద్రాసునుంచి విల్లుపురంవరకు రైల్వేమార్గము విద్యుద్దీకరణ పని త్వరలోనే ప్రారంభమవుతుందని కేంద్ర మంత్రి చెప్పారు

వానాటికి దగ్గరఅవుతున్న ప్రపంచంలో బడుగుదేశాల పురోగతికి ఇతరుల సౌభాగ్యానికి అంతరాయముగా గురించారని, బడుగుదేశాలకు సహాయం చేసే విషయమై శ్రద్ధ చూపుతున్నారని శ్రీ జగ్ జీవన్ రాం అన్నారు.

"పరిమిత సంపదతో" అపర్యాప్తమైన అభివృద్ధి కార్యక్రమానికి భారతదేశం పూనుకుంది. ఏరంగం ఎమి సాధించినా ఆకీర్తి దేశమంతకు చెందుతుంది. జీవన ప్రమాణము తక్కువగా వుండే పన్ను విధింపుకు అవకాశములేని చోట పుట్టతిని అధికంచేసి తద్వారా జాతీయ సంపదను వృద్ధి చేసుకునే మార్గాను అన్వేషించాలి. సంపద సమానముగా పంపిణీ అవుటకు ఇల్లాంటి వాణిజ్య సంస్థల సహకారం అవసరమవుతుంది" అని జగీవనరాం చెప్పారు.

మండలి అధ్యక్షుడు శ్రీ హెచ్. పి. కోఠారి ప్రారంభంలో స్వాగతం చెప్పి దక్షిణాదిన రవాణా అసౌకర్యాలు గూర్చి తెలియచేశారు. శ్రీ డి.పి.కోఠారి వందనము అర్పించారు.

మధిర పంచాయతీ సమితి

ఖమ్మం, అక్టోబరు 14: 'మధిర పంచాయితీ సమితి' అధ్యక్షుపదవికి 10వ అదీన మధిరలో జరిగిన యెన్నికల్లో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ గుగ్గిళ్ళ నేనివెంకయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షుపదవికి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ అవధానుల వీరాంజనేయశాస్త్రి ఏకగ్రీవంగా నే ఎన్నికైనారు. ఖమ్మం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఆచంట సత్యనారాయణరావు యెన్నికల సమావేశానికి అధ్యక్షతవహించారు. జిల్లాలో నూతనంగా యేర్పడిన యీ పంచాయితీ సమితిలో (24) గ్రామ పంచాయితీలున్నాయి. దీనితో ఈ జిల్లాలో మొత్తం ఆరు పంచాయితీ సమితులు యిప్పుడు పని చేస్తున్నాయి. సమితి, అధ్యక్షుడు ఉపాధ్యక్షులు నాలాలకు ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీయుతులు గుగ్గిళ్ళ నేని వెంకయ్య, అవధానుల వీరాంజనేయ శాస్త్రిగార్లు మధిరతాలూకా కాంగ్రెసు అధ్యక్షకార్యదర్శులుగా ప్రస్తుతంవున్నారు.

ఆస్థానకవి 95వ జయంతి

రాజమండ్రి, అక్టోబర్ 14. కవిసార్వభౌమ శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి 95వ జయంతి 10వ తేదీ ఉదయం రాజమండ్రి పౌరులు జరిపారు. శ్రీ కృష్ణమూర్తిశాస్త్రి దంపతులను మంగళవాద్యములతో వారి గృహంనుంచి పురపాలక సంఘ కార్యాలయం ఆవరణలోవున్న వారి శిలావిగ్రహం వద్దకు తోడ్కొని వచ్చి, శ్రీ రామేవ ఆదినారాయణ దంపతులచే గురుపూజ చేయించారు. పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ నిమ్మగడ్డ వెంకటనరసింహం అధ్యక్షతవహించారు. తణుకులోని న్యాయపీఠ ప్రధానులు శ్రీ పామర్తి వెంకటరమణకవి, శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య ప్రభృతులు పలువురిందు పాల్గొన్నారు. ఈ సందర్భంలో మూడుగోజులు సభలూ, ప్రసంగాలూ ఏర్పాటుచేశారు. (స్వ. వి.)

ఒరిస్సాకు మిడుతల దండు

అరకులోయనుంచి ప్రయాణం

జయపురం, అక్టోబర్ 15: విశాఖపట్టణం జిల్లాలోని అరకులోయనుండి 8 పదరపు మైళ్ల మిడతలదండు దక్షిణ ఒరిస్సా, కొరాపుట్ జిల్లాలవైపు వస్తున్నదని నేటిఉదయం తెలియవచ్చింది.

కొరాపుట్ జిల్లా అధికారులు ఆంధ్ర - ఒరిస్సా సరిహద్దువగలపాడ్వా ప్రాంతంలో మిడుతల దండు నివారణ చర్యలు తీసుకుంటున్నారు.

మిడుతలదండు ఒరిస్సా వైపు వస్తున్నదని ఆంధ్రప్రభుత్వం ఒరిస్సా అధికారులకు తెలియపరచింది.

చక్కెర ఉత్పత్తి పెంపు

లక్ష్యంపై షా వివరణ

కాన్పూర్, అక్టోబరు 16: తృతీయ ప్రణాళిక కాలంలో ఏడాదికి 30 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి చెయ్యాలని మొదట భావించినా 35 లక్షల టన్నులు ఉత్పత్తిచేయడం యిప్పుడు లక్ష్యంగా పెట్టుకొన్నామని కేంద్ర పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ మనూభాయ్‌షా నిన్న నిక్కడి వల్లడించారు.

చక్కెర పెట్టుబడులు సంఘం 28వ వార్షిక మహాసభను ఆయనప్రారంభిస్తూ విదేశీద్రవ్యం హెచ్చుగా సంపాదించవలసివచ్చినందున ఎగుమతులను వృద్ధిచెయ్యాలని, అందుచేత చక్కెర ఉత్పత్తి పెంచేందుకు నిర్ణయించామని అన్నారు.

నందికొట్కూరు పంచాయతి (కర్నూలుజిల్లా)

టెండరు నోటీసు

ఈ క్రింద కనుపరచిన పనులకు సీలువేసిన టెండర్లు 25-10-60 తేదీ సా॥ 4 గంటలవరకు యీ క్రింద సంతకముచేసినవారికే తీసుకొనబడును. సదరు టెండర్లు అదేరోజు 5 గంటలకు పరిశీలింపబడును. పనిచేయు కాలమునందు విధానములు పంచాయతీ ఆఫీసునందు తెలుసుకొనవచ్చును.

పని పేరు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు మొత్తం
	రు.	రు.
1. కె. జి. రోడ్డునుండి పగిడాల రోడ్డు 700 అ॥ సిమెంటురోడ్డు వేయుట	21,000/-	1200/-
2. 10 వార్డులో ప్రక్క నాలీలు కట్టుట	1600/-	80/-
3. పంచాయతి వివిధ వార్డులలో 24 కసువుతొట్లు నిర్మించుట	900/-	45/-

(సం) యన్. నారాయణశెట్టి,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

టిక్-20
ఒక టాటా-ఫైసన్ ఉత్పత్తి
నల్లులను చంపును

గమనిక: దయజేసిన

బాగుగా కడిగివేయబడును
క్విం05
వాషబుల్ రాయల్ బ్లు
క్వింక్ వాషబుల్ ర

'కాంగ్రెస్ అమలుచేస్తున్నది కమ్యూనిస్టు విధానాలే'

ఎన్నికలకు 6 నెలలు ముందుగా కాంగ్రెసు తప్పుకోవాలని రాజాజీ విమర్శ

తిరుచ్చి, అక్టోబరు 15: కాంగ్రెసు పార్టీ దేశంలో కమ్యూనిస్టు విధానాలను అమలు జరుపుతున్నందున కమ్యూనిస్టులు సంతోషపడుతున్నారు. నేడు పరిపాలనా బాధ్యత లేకుండానే కమ్యూనిస్టులు దేశాన్ని పాలిస్తున్నారు." అని శ్రీ రాజగోపాలాచారి నేడిక్కడ బహిరంగ సభలో చెప్పారు.

"కమ్యూనిస్టు విధానాలు అనుసరిస్తే ఎన్నికల్లో గెలుపొందవచ్చునని కాంగ్రెసు అభిప్రాయపడింది. కంట్రోల్ మొదలైన కమ్యూనిస్టు విధానాలను కాంగ్రెసు అనుసరిస్తున్నది. ప్రజలు జాగరూకతతో వీటిని అపకపోతే దేశానికి ప్రమాదము. కాంగ్రెసు విధానాలను సర్వులను విమర్శించే ప్రతిపక్షాన్ని ఏర్పరచవలసే ఇందుకు తగినమందు.

బ్రిటిషుపాలన, కాలంలోనే ప్రజలకు స్వేచ్ఛాప్రభుత్వ ముండినది ప్రజలను సంతోషపరచడం కంటే తన అధికారాన్ని కాపాడుకోవడమే భారతప్రభుత్వానికి ముఖ్యమైంది. కాంగ్రెసుపాలన అధికారంనుండి తొలగించబడితే ప్రజలు సంతోషించరని కాంగ్రెసు తలచటం తప్పు.

కేంద్రప్రభుత్వం ఎక్కువ అధికారాన్ని తీసుకొని, రాష్ట్రప్రభుత్వాలకు కొద్దిపాటి అధికారాన్ని మాత్రము వదలింది. రాష్ట్రప్రభుత్వాలకు రాజకీయ అధికారం చాలా తక్కువ. ప్రజలను సంతోషపరచాలంటే అధికాధికారము అవసరము. దురదృష్టవశాత్తు ఆర్థిక వ్యవస్థ యావత్తు కేంద్రం అధికారంలో ఉంది. ఇందువల్ల రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం దయాదాక్షిణ్యాలపై ఆధారపడి వున్నవి.

కాంగ్రెసులో అవినీతి

ఎక్కువ అధికారం హస్తగతం చేసుకున్నందువల్ల ప్రజలు సహించరానంతటి అవినీతి కాంగ్రెసు పార్టీలో ఉన్నది. ఈ అధికారానికి కాంగ్రెసు పార్టీలోనే నీచ పోటీ జరుగుతున్నది. ఈ అవినీతిని రూపుమాపాలంటే కాంగ్రెసు ప్రభుత్వ అధికారాన్ని తగ్గించాలి.

ప్రభుత్వ విధానాలు

ప్రభుత్వము అనుసరిస్తున్న సాంఘిక, ఆర్థిక విధానాల ఫలితంగా అవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నవి. ప్రజలపై విధించవలసిన పన్నులన్నీ విధించింది. ఇంకమీదట పన్నులు పెట్టించుటకు ప్రజలకు శక్తిలేదు. అయినా మూడవ ప్రణాళిక అవసరాలకు రు. 1650 కోట్లకు ప్రభుత్వం క్రొత్త పన్నులు విధించబోతున్నది.

ప్రజలపై ప్రత్యక్షపన్ను ప్రభుత్వం విధించలేదు. ఇప్పటికే ప్రత్యక్షపన్నులు తక్కువ. గనుక పరోక్షపు పన్నులు విధిస్తుంది. అనగా అవసర వస్తువుల ధరలు ఇంకా పెరుగుతవన్నమాట!

భూసంస్కరణలు

కౌలుదార్లకు లాభం కలుగజేసే సంస్కరణలను మాపార్టీ వ్యతిరేకించదు. కాని ప్రజలకు ఆగ్రహపైగల హక్కులను పోగొట్టటాన్ని మాత్రము ఖచ్చితంగా వ్యతిరేకిస్తాము. ఒకరి ఆస్తిని తీసుకునేందుకు ఇంతకు ముందన్నదూ దేశంలో చట్టములేదు. గనుక ప్రభుత్వం అలా చేసేందుకు వీలులేదు. పన్నులు వేయవచ్చు. ఎక్కువ భూమి స్వాధీనం చేసుకున్నందుకు పరిహారం ఇస్తామని ప్రభుత్వము చెప్పవచ్చు. కాని స్వాధీనం చేసుకున్న దానికంటే తక్కువగా ప్రభుత్వం పరిహారమిస్తుంది.

అధికార ఉపయోగం

ప్రజలకు ఎక్కువ అధికారముండాలని, ప్రభుత్వానికి కనీస అధికారముండాలని స్వతంత్రపార్టీ కోరుతున్నది. ఇతరపార్టీల అభివృద్ధిని అరికట్టే హక్కులో కాంగ్రెసుపార్టీ ఉన్నది. ఎన్నికల్లో పోటీచేసేందుకు అవసరమైన నిధులను ఇతరపార్టీలు యాచిస్తున్నవి. అధికారపార్టీ అధికారంతో నిధులు సేకరిస్తున్నది. నిధులసేకరణకు అధికారం ఉపయోగించరాదనటాన్ని కాంగ్రెసు నిరాకరించింది.

ఆఇటీవల జరిగిన కేరళ ఎన్నికల్లో కమ్యూనిస్టుపార్టీని ముందు అధికారంనుండి తొలగించారు. అదేవిధంగా జనరల్ ఎన్నికలకు కేవలం కొద్ది నెలలు ముందు కాంగ్రెసుపార్టీ అధికారంనుండి తప్పుకోవాలని కోరుతున్నాము కాని ఎన్నికల్లో గెలుపొందటానికి మేము మంత్రులుగానే ఉండాలని వాళ్లు చెబుతున్నారు. కేరళలో చేసిన మూడికి పరిపాలనా బాధ్యతను అధ్యక్షునికి రాష్ట్రగవర్నర్లకు అప్పగించాలి. కాంగ్రెసు పార్టీ అధికారంనుండి తప్పుకొని పోటీ చేసే ఎన్నికల్లో తప్పకుండా ఓడిస్తాము. లేకపోతే ఎన్నికలు సరిగా జరుగవు. బ్యాలెట్ పెట్టెల విషయంలో జోక్యము చేసుకుంటారని నేను చెప్పుచున్నాను. అధికార ప్రాబల్యంక్రింద [illegible] పోటు చేసేందుకు [illegible]

[illegible] కాంగ్రెసు పార్టీ అనుసరిస్తున్న [illegible] విధానానికి కమ్యూనిస్టుల సిద్ధాంతానికి భేదములేదు.

ఆంధ్ర స్టేజి నటుల దీక్ష

బాలరాజ్ సహానీ ప్రశంస

మద్రాసు, అక్టోబరు 15: సుప్రసిద్ధ స్టేజి, సినిమా నటుడు, హిందీ "కులదైవం" ముఖ్య పాత్రధారి శ్రీ బాలరాజ్ సహానీ గౌరవార్థం భారత ప్రజా నాట్యమండలి మద్రాసుశాఖ 14 వ తేదీ శుక్రవారం సాయంకాలం వాణి మహల్ లో సభ జరిపింది. తమిళ "కులదైవం" ముఖ్యనటుడు శ్రీ సహస్రనామం అధ్యక్షతన సభకు అధ్యక్షత వహించారు. తెలుగు "కులదైవం" ప్రధాన పాత్రధారి శ్రీ గుమ్మడి వేంకటేశ్వరరావు సహానీకి పట్టుశాలువ కప్పి సత్కరించారు. మద్రాసు ప్రజానాట్యమండలి తరపున డాక్టర్ జి. రాజారావు "ప్రజా నాట కోద్యమ సంస్థాపకుని"కి సన్మానపత్రం సమర్పిస్తూ ఆయన నటించిన 60 చిత్రాలలో దాదాపు పదింటిలో నటన "యాక్టింగ్ టెక్నిక్"లో బృహద్గ్రంథం వంటిదన్నారు. శ్రీ గుమ్మడి మాట్లాడుతూ బాలరాజ్ నేటి భారత అగ్రశ్రేణి నటులలో రారాజు అని కీర్తించారు. ఆయన నిరాడంబరత్వాన్ని మెచ్చుకొన్నారు. శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావు ఉపన్యసిస్తూ చలనచిత్ర కళాకారులు నాటకరంగం అభివృద్ధి కూడా తమ పవిత్ర బాధ్యతగా భావించవలెనన్నారు. శ్రీ సహానీ సమాధానమిస్తూ నటులు స్వర శిఖరాలపై వుండక జనసామాన్యంలో కలసిమెలసి, ప్రజలలో ఒకరిగా ప్రవర్తించి, నటనా కౌశలాన్ని పెంపొందించుకోవాలన్నారు. నటులను దేవతలుగా ఆరాధించడం అటు నటులకు ఇటు ప్రజలకు శ్రేయస్కరం కాదన్నారు. నాటకరంగంలో ఆంధ్రులు పట్టుదల అసదృశమన్నారు. "ఇండియన్ బాలే సెంటర్" దర్శకుడు శ్రీ వేణుగోపాల్ "రికాబాలా" నృత్య ప్రదర్శనంతో కార్యక్రమం సమాప్తమైనది.

శ్రీ గుర్రాల కృష్ణారావు నాయుడు మృతి

రాజమండ్రి, అక్టోబరు 12: తూర్పు గోదావరిజిల్లాలోని ప్రముఖ క్రిమినలు లాయరు శ్రీ గుర్రాల కృష్ణారావు దానవాయి పేటలోని స్వగృహంలో స్వర్గస్థులైనారు. వయస్సు 72. వారికి ముగ్గురు కూతురులూ అయిదుగురు కుమారులూ వున్నారు. శ్రీ కృష్ణారావు వంగే మాతర ఉద్యమంరోజుల్లో రాజమండ్రి ప్రభుత్వకళాశాలనుండి పంపించివేయబడ్డ విద్యార్థి. పట్టభద్రులై ఉపాధ్యాయుడుగా అమలాపురంలో పనిచేసే రోజులలో స్వర్గీయ శ్రీ కళావెంకటరావు వీరి విద్యార్థి. పెద్దాపురం పురపాలక సంఘానికి అధ్యక్షులుగా 8 సంవత్సరాలు పనిచేశారు. (స్వ. వి.)

లక్నో, అక్టోబరు 14: గోమతి నదీతీరాల్లో చిక్కుకున్న లక్నో నగర వాసులకు విన్న విమానాల నుండి ఆహార పదార్థాలు పడవేశారు. ఎక్కువగా పడవల్లోను, మోటారు లాంచీలలోను ఆహార పదార్థాలు సరఫరా చేశారు.

రియర్ అడ్మిరల్ మెక్‌బర్నీ జాక్సన్

నౌకా ఉద్యోగి కేప్టెన్ థియెడోర్ హెచ్. డేవి

అమెరికన్ పతాక నౌక 'గ్రీన్విచ్ బే'

మద్రాసు, అక్టోబరు 15: ఆదివారం నాడు మద్రాసు వస్తున్న అమెరికన్ గ్రీన్విచ్ బే నౌక, విమానప్రమాదంలో చిక్కుకున్న ఒక ఎనమండుగురు ప్రాణాలను విచిత్ర పరిస్థితుల్లో రక్షించింది.

1960 జూన్ 15 వ తేదీని, సిబ్బందితోసహా 55 మంది పయనిస్తున్న ఒక 'ఎయిర్ ఫ్రాన్స్ డి సి-4 విమానం' బ్రహ్మయిన్‌దీవి సమీపంలో పర్షియన్ సింధుశాఖలో కూలిపోయినప్పుడు, ఈ నౌక సిబ్బంది తొమ్మిదిమందిని సముద్ర గండంనుంచి తప్పించింది.

ఇతర పడవలకంటే ముందుగా గ్రీన్విచ్‌బేకు సంబంధించిన చిన్న నావలు ఆ గుప్తస్థంఘటన జరిగిన తావుకు నల్లి విమానశిథిలావశేషాన్ని పట్టుకుని ప్రేలాడుతున్నవారిని రక్షించినవి. రక్షింపబడిన 9 మంది లో ఒకడు దారిలో మరణించాడు. ఈ నౌక తాలూకు మెడికల్ ఆఫీసర్ చిన్నపడవలో వెళ్లి గండంతప్పి బయటపడిన వారికి అత్యవసర ప్రథమచికిత్స చేశారు.

గోడీదీతి కోస్తాలోగల ఒక అఖాతం పేరున గ్రీన్విచ్‌బే అని పిలవబడే ఆ చిన్నతిరహా పీస్లేన్ ఓండర్ నౌకకు 1945 లో జలప్రవేశ మహోత్సవం జరిగింది. ఈ తిరగతి నౌకల్లో ఇది 28 వది. దీని పూర్తి పొడవు 311 అడుగులు. వీతి 41 అడుగులు, వేగం 18 నాట్లు.

1949 లో, అమెరికా నౌకాదళ సుదూర ప్రాచ్య విభాగం కమాండర్ పతాక నౌకగా ఈ 'ఎయిర్ కండిషన్డ్' నౌక మధ్య ప్రాచ్యం, దక్షిణాసియా రేవులను సందర్శిస్తూనే ఉన్నది.

గత సంవత్సరం సెప్టెంబరులో ఈ అమెరికన్ పతాక నౌక మద్రాసును తొలిసారిగా సందర్శించింది. అప్పుడు కేప్టెన్ రాబర్ట్ వి. రీర్, (యు. ఎస్. ఎన్.) ఈ నౌక కమాండరుగా ఉన్నారు. మధ్యప్రాచ్య దళం కమాండర్ రీర్ అడ్మిరల్ జేమ్స్ ఆర్. నీ.యు.ఎస్.ఎన్. కూడా ఆ నౌకలో ఇక్కడికువచ్చారు.

ప్రస్తుతం కేప్టెన్ థియడోర్ హెచ్. డేవి ఈ నౌక కమాండరుగా ఉంటున్నారు. క్రిందటిసారి అడ్మిరల్ రీర్ బదులుగా వచ్చిన రీర్ అడ్మిరల్ అండ్రూ ఎమ్. జాక్సన్, (యు. ఎస్. ఎన్) కు పతాకనౌకగా ప్రస్తుతం ఈ నౌక పర్యటన గావిస్తున్నది.

అంతకు ముందు పసిఫిక్ లో మూడవ కాలియర్ డివిజన్ కమాండర్ గా ఉన్న అడ్మిరల్ జాక్సన్ 1930 లో అమెరికన్ నేవల్ అకాడమీలో గ్రాడ్యుయేట్ అయ్యారు. అన్నాపొలిస్ లో తన తిరగతిలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడైన జాక్సన్‌ను యుద్ధనౌక మిసిసిపీలో పనిచేయుటానికి నియోగించారు.

ద్వితీయ ప్రపంచ మహాయుద్ధం తొలివిళ్లలో వాషింగ్టన్ నగరంలో ఆయన విమానాల డిజైనుల విషయమై పనిచేస్తూండేవారు. కాని 1943 లో పసిఫిక్ యుద్ధరంగానికి వెళ్లారు. యుద్ధానంతరం పరిశీలన కదనరంగంలోనే పనిచేసిన జాక్సన్‌కు సముద్రంమీద, ఆకాశంలో చూపిన ధైర్య సాహసాలకు అనేక అవార్డులు బహూకరించారు.

అనేక యుద్ధనౌకలకు ఆయన పౌరాణ్యం వహించటంతోపాటు, అణుశక్తి కమిషన్‌లో కూడ పనిచేశారు.

ఇతర అవార్డులతోపాటు ఆయనకు రెండు బంగారు నక్షత్రాలుగల లీజియన్ ఆఫ్ మెరిట్, డిస్టింగ్విష్ ఫ్లయింగ్ క్రాసు, రెండుప్రెసిడెన్షల్ యూనిట్ సిటేషన్లు పొందారు.

"ఈ గ్రీన్విచ్ బే కమాండర్ కేప్టెన్ జేవిస్ ఈ పతాక నౌకలో చేరక పూర్వం దక్షిణ బ్రోపాలో మిత్రరాజ్యాల విమానదళం కమాండర్ ఇన్-చీఫ్ సిబ్బందిలో ఉండేవారు. కాలిఫోర్నియా యూనివర్సిటీ గ్రాడ్యుయేటు అయిన తర్వాత 1937 లో ఫ్లారిడాలోని పెన్సకోలా ఏవియేషన్ కాడెట్ స్కూల్‌లో విమానవిద్య నభ్యసించారు.

ద్వితీయ ప్రపంచ మహాయుద్ధ సమయంలో అట్లాంటిక్ లో టాంకర్ పెట్రోల్ ప్లేన్ స్క్వాడ్రన్ కమాండ్‌తో సహా జలాంతర్గామి విధ్వంసక రంగంలో అనేక ఉద్యోగాలు చేశారు.

ప్రజా సంఘాల నిధుల నిర్వహణ

కమిషనుల ఏర్పాటుకు స్వతంత్రపార్టీ సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 11: అఖిల భారత స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్. జి. రంగా పేడిట్టుట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ స్థానిక సంస్థలు పంచాయతీలు, సహకార సంఘాలు, ధర్మాదాయ దేవాదాయ సంస్థలు, వెనుకబడి వర్గరకతులకు ఉద్దేశించిన పెక్కు సంఘాల నిర్వహణకు, అజ్ఞాయితీకి, సహాయపడడానికి, మార్గదర్శకంగా వుండడానికి నిష్పాక్షికమైన రాజకీయాలతో సంబంధంలేని, న్యాయస్థానాలవలె స్వతంత్ర ప్రతిపత్తిని కలిగి వుండే "కమిషనులు" ప్రతి రాష్ట్రంలోను ఏర్పడాలని తమ పార్టీ క్రొత్తగా కోరనున్నదని చెప్పారు. ఈ కమిషనులకు ప్రభుత్వ నిధులను పంపిణీ చేసేఅధికారంకూడా వుంటుంది. ఈ సందర్భంలోనే శ్రీ సి. డి. దేశముఖ్ వంటి స్వతంత్రులైన, రాజకీయేతర నాయకులతో కూడ ఈ విషయం చర్చించడానికి ప్రయత్నిస్తున్నట్టుగా కూడా చెప్పుకొచ్చారు.

వీరి యోచనల ప్రకారం ఈ కమిషనులకు ప్రస్తుతం పదవిలో వున్న లేదా రిటైర్ అయిన జడ్జీలు లేదా అలాంటి ప్రతిపత్తి కలిగినవారెవరైనా అధ్యక్షులుగా వుండాలి: ఈ సంస్థలమీద మంత్రులకు ప్రస్తుతం వున్న సుగుతర మైన బాధ్యతలను, వ్యామోహాలను తొలగించి, తమ రాజకీయ ప్రయోజనాలకు అనువుగా ఈసంస్థలను వినియోగించకుండా చేయడం ఈ ఏర్పాటు ప్రధాన లక్ష్యంగా వుంది.

పార్టీ రాజకీయాలను పంచాయతీలకు దూరంగావుంచాలని ప్రణాళికాసంఘం చెప్పుచు శ్రీ ఎస్ జారాయణ్ చేసిన ప్రకటనమీద శ్రీ రంగా వ్యాఖ్యానిస్తూ స్థానికసంస్థల ప్రధాన కార్యకర్తలను ఎన్నికైనవారి మధ్య లాటరీద్వారా నిర్ణయించడంద్వారా రాజకీయ వాతావరణాన్ని ఈ సంస్థలనుంచి దూరంచేయవచ్చునన్నారు. ఈ సూత్రం పరిషత్తులకు, సమితులకు కూడా వర్తింపజేయవచ్చునని, దీనివల్ల అధికారానికి ప్రాకులాట, కులతత్వం వగైరాలు తొలగిపోగలవని, గ్రామీణులు వగైరాలు ఇవ్వటంద్వారా అధికారపక్షానికి వీని మీద బలమున్నదని కలిగివుండే అవకాశం పోతుందనికూడా చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల పద్ధతిని ప్రణాళికా సంఘం మార్పుచేయవలసిందిగా శ్రీమన్ నారాయణ ప్రకటనను తాము పరిశీలించమన్నారు.

సహకార సిద్ధాంతాన్ని గురించి ప్రస్తావిస్తూ స్థానిక ప్రజాస్వామిక సహకార పనిచేయుటానికి నియోగించారు.

అహమ్మదాబాద్ జిల్లాలో అస్పృశ్యత

గ్రాంట్లు ఆపివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

అహమ్మదాబాదు, అక్టోబరు 18: స్థానిక అభివృద్ధి పథకాల క్రింద హరిజనులకు ప్రత్యేక కుళాయిలు ఏర్పాటు చేసినందుకు అహమ్మదాబాదు జిల్లాలోని 10 గ్రామాలకు అభివృద్ధి పథకాలక్రింద యిచ్చే గ్రాంట్లను ఆపివేయాలని అహమ్మదాబాదు జిల్లా అస్పృశ్యతా నివారణ సంఘం తీర్మానించింది.

బాపూజీయి శాలాశాలా ఒక గ్రామం, జెగామశాలాశాలా 6, బిల్కాశాలాశాలా 2, సనంద్ శాలాశాలా 1 గ్రామం. ఈ గ్రామాల పంచాయతీలకు గ్రాంట్లు యివ్వడం ఆపివేయవలసిందిగా ప్రభుత్వానికి సిఫారసు చేసేందుకు కూడా ఆ సంఘం నిశ్చయించింది.

డెగామ్‌లో చాలా కోటాల్లో లోకి హరిజనులను రానివ్వడము లేదని తెలియవచ్చింది.

పంటల తరహానుబట్టి ఎరువుల పంపిణీ

తూర్పుగోదావరిజిల్లా పరిషత్తు నిర్ణయం: కోర్టుల పద్ధతికి విముఖత్వం

[స్వకీయ విలేఖరి]

కాకినాడ, అక్టోబర్ 15: రసాయనిక ఎరువులను కోర్టుల పద్ధతిని పంపిణీ చేయాలనే ప్రతిపాదనను తూర్పుగోదావరిజిల్లా పరిషత్తు నిరాకరించింది. ఎకరాల పరిమితి ప్రాతిపదికగా, పంటల తరహాను బట్టి ఎరువులు పంచాలని స్థాయీ సంఘం చేసిన సిఫారసును ఆమోదించింది.

12 వ తేదీ మధ్యాహ్నం శ్రీ తోట రామస్వామి అధ్యక్షతన తూర్పుగోదావరిజిల్లా పరిషత్తు సమావేశమైనప్పుడు కోర్టుల పద్ధతిని ఎరువుల పంచాలనే సూచనను శ్రీయుతులు పుత్సల సత్యనారాయణ, డా. ఎ. బి. నాగేశ్వరరావు చేశారు. శ్రీయుతులు రుద్రరాజు రామలింగరాజు, వి. కృష్ణంరాజుబహదూర్ కోర్టులుపద్ధతిని ఎరువుల పంపిణీని వ్యతిరేకించారు.

ఉపాధ్యాయుల రాజకీయాలు

పరిషత్తు సిబ్బందిని, ఉపాధ్యాయుల బదలాయింపులు ఒక కమిటీద్వారా జరగాలనే సూచనను అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి నిరాకరించారు. అలాంటి బదలాయింపులు పరిషత్తు చైయిర్మన్ సాంతి విచక్షణతో చేసేపద్ధతి సక్రమమైనదని వాదించారు. బదలాయింపులకు గాను సభ్యులు వ్యక్తిగతమైన సూచనలు ఇవ్వవచ్చునన్నారు.

శ్రీ రుద్రరాజు రామలింగరాజు ఈ చర్చలో జోక్యం కలిగించుకొని గ్రామాలలోని కక్షులకు గ్రామాలలోని ఉపాధ్యాయులు కారకులని, వారి రాజకీయాలు ఈ కక్షులకు కారణమౌతున్నందున, అటువంటి ఉపాధ్యాయులను పరిషత్తు తీవ్రంగా హెచ్చరించాలని కోరారు.

శ్రీ అల్లూరి వెంకటరామరాజు మాట్లాడుతూ, ఉపాధ్యాయులకుకూడా పౌరస్వత్వ హక్కులున్నవని, వారు రాజకీయాభిప్రాయాలను కలిగివున్నారనే కారణాన, వారిపై కక్షు తీర్చుకోవడం సబబు కాదన్నారు. ఉపాధ్యాయులు తమ వృత్తి ధర్మం సక్రమంగా నిర్వహిస్తున్నంతకాలం వారిపైవో తిడితేవడం మంచిది కాదని హెచ్చరించారు.

జిల్లాలో ఆహారపరిస్థితినికూడా పరిషత్తు చర్చించింది. పొరుగు రాష్ట్రాలకు ధాన్యం, బియ్యం ఎగుమతులు ఆపించడానికి జిల్లాపరిషత్తు ప్రయత్నించాలని డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు కోరారు. దుర్భిక్షానికి గురైన ప్రాంతాల్లో చాకిడిపోలు పెట్టాలని శ్రీ పుత్సల సత్యనారాయణ సూచించారు. ఈ సూచనలన్నీ స్థాయీసంఘానికి అందజేయగలవని అధ్యక్షులు శ్రీ రామస్వామి చెప్పారు.

జిల్లాలోని నిరుద్యోగ పరిస్థితులను కూడా జిల్లా పరిషత్తు చర్చించింది.

మద్యనిషేధం అమలు సరిగా నే వుందనే నివేదికను మాజీమంత్రి డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు, శ్రీ దూర్వాసుల వెంకటసుబ్బారావు ఖండించారు.

హయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయుల దుస్థితి శ్రీ రుద్రరాజు రామలింగరాజు పరిషత్తు దృష్టికి తెచ్చారు.

న్యాయ కళాశాల నూతన భవనాలు

నవంబరులో ప్రధాన న్యాయమూర్తిచే ప్రారంభం

హైదరాబాద్, అక్టోబరు 12:— భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా నవంబరు మొదటివారంలో వచ్చి ఇక్కడ అయిదురోజు లుంటారు.

ఈ సమయంలో ప్రధాన న్యాయమూర్తి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణలో పదిలక్షల రూపాయలతో కట్టిన న్యాయకళాశాల భవనాలకు ప్రారంభోత్సవం జరుపుతారు.

హైకోర్టును చూచి ప్రధాన న్యాయమూర్తి నాగార్జునసాగర్‌కు కూడా వెళ్లి వచ్చు నని అనుకుంటున్నారు.

హైదరాబాద్, అక్టోబరు 14:— రిటైర్డ్ కార్యదర్శి శ్రీ మహమ్మద్ అబ్దుల్ హమీద్, శ్రీమతి లలితా సచార్ సు కలుసుకున్నారు.

ఆంధ్ర కళామండలి దశరా వుత్సవాలు

చెన్నపురి ఆంధ్ర కళామండలి వారి ఆధ్వర్యాన, సర్ అమ్‌లీ బిగ్స్ ఇన్‌స్టిట్యూట్ డ్రమటిక్ హాలులో గత శనివారం కుమారి ఆర్. విజయలక్ష్మి చే భరతనాట్య ప్రదర్శనం జరిగింది.

చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సదరన్ రైల్వే) శ్రీ పి. వి. మీనన్ సతీమణి శ్రీమతి రుక్మిణీ మీనన్ పై కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

మండలి కార్యదర్శి శ్రీ వి. రాధాకృష్ణయ్య శ్రీమతి రుక్మిణి మీనన్ గారిని సభ్యులకు పరిచయం చేశారు.

భరతనాట్య ప్రదర్శనానంతరం శ్రీమతి రుక్మిణీ మీనన్, నర్తకి అభినయాన్ని, హావభావ ప్రదర్శనా కౌశలాన్నీ మెచ్చుకుంటూ, అమెకుసిసలైన తరిఖీగునిచ్చిన శ్రీ యస్. రామస్వామి కృషినీ అభినందించారు.

తర్వాత శ్రీ పి. వి. మీనన్ శ్రీ వేదం వెంకటరాయశాస్త్రి మాట్లాడారు.

మండలి సహాయ కార్యదర్శి శ్రీ వి. సీతారామరావు వందన సమర్పణతో కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

రేపల్లె మునసబ్ కోర్టులో 700 దావాలు

మూడవకార్డు ఏర్పాటు చేయాలని న్యాయవాదుల సంఘం విజ్ఞప్తి

[స్వకీయ విలేఖరి]

రేపల్లె, అక్టోబర్ 15: రేపల్లె మునసబు కోర్టులో 700 వరకు పరిష్కారం కాని కేసులు నిల్వవున్నందున కక్షిదారులు చాల వ్యయ ప్రయాసలకు గురి అవుతున్నారని రేపల్లె న్యాయవాదుల సంఘం మొన్ననే చావలి కృష్ణయ్య అధ్యక్షతన సమావేశమై తీర్మానించారు.

అందువల్ల ఇప్పుడు ఇక్కడ పని చేస్తున్న మునసబు కోర్టులు కాకతాళీయంగా మరొక మునసబు కోర్టుకూడా ఏర్పాటుచేసి పాత దావాలన్నీ సత్వరం పరిష్కరించవలయాలని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టును కోరారు.

ఈ విషయమై గుంటూరుజిల్లాజడ్జిని, హైకోర్టు, ప్రధాన న్యాయమూర్తిని కలుసుకోనడానికి, నిపేదిక సమర్పించడానికి గాను క్రియాకులు కాకాని శ్రీ కృష్ణయ్య, వేదాంతం లక్ష్మీపతి, నేతి వెంకటరమణ, అనగాని భగవంతరావు, మండలి సుబ్రహ్మణ్యం, కొర్రపాటి వెంకటాచలపతిరావు, మైనేని వెంకట నారాయణచౌదరి, గడ్డె మాధవరావులతో ఒక ఉప సంఘాన్ని ఏర్పాటు చేశారు.

రస్టన్ సకాల సహాయము!

స్టాక్ వద్ద లభించును
రస్టన్ హారిజాంటల్ ఆయిల్ ఇంజనులు



1 ZHR 11 b.h.p



2 XHR 14 b.h.p.

మానవుడు పరిస్థితులకు దాసుడు. ప్రకృతిలోని దూరత అతని పవ్వనినంత పొలములను వీరుదూరముగా నార్చవచ్చును. యంత్ర శక్తి తగ్గిన యెడల, అతని పారిశ్రామిక ఉత్పత్తి కొంతవరకును. అందువేత అతని కష్టకాలములో, ఒడుదుడుకులు లేక యంత్ర శక్తినిచ్చే రస్టన్ పై ఆధారపడుటలో వేత్కుకొనెను. సమ్మకమైన తన్నకో హారిజాంటల్ ఆయిల్ ఇంజనులు. 11 బి.హెచ్.పి. నుండి 18 బి.హెచ్.పి. వరకు గలవు. ఇవి దృఢంగా పనిచేయునవి, ధోరణుగలవి, తక్కువ ఖర్చు గలవి, వ్యయపాయములవకు. పరిశ్రమలకు అనేక విధములు పాడబడుచున్నది.

గ్రీవ్స్ వారి అమ్మకం తరువాత సర్వీసు ఏర్పాటులో మీకు రస్టన్ అనేక యేండ్లు లాభదాయకమైన పరిణామములను తప్పక యిచ్చును.



3 HRO 18 b.h.p.

గ్రీవ్స్ కాటన్ & కంపెనీ లిమిటెడ్
19, సెకండ్ లైన్ బీచ్, మద్రాసు.

6C/60-8 TEL

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad. Phone: Madras 2544 & 21747 Hyderabad: 3703.